


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


## కరీంనగర్ మేయర్ బీజేపీదే!




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 48 | మంగళవారం 17 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## టెక్నాలజీ అనుసంధానంతో సుపరిపాలన



**సులభంగా పౌర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఆర్టీజీఎసపై సమీక్షలో చంద్రబాబు**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి అనుగుణంగా ప్రతి ప్రభుత్వ శాఖ సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు అత్యంత సులభంగా ప్రజలకు చేరువ కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ఆ లక్ష్యంతోనే అడుగులు వేస్తామని పేర్కొన్నారు. పాలన ప్రక్రియలు, నిబంధనలు మరింత సరళం చేసేలా

## చంద్రబాబుతో తెలంగాణ మంత్రి తుమ్మల భేటీ




**ఉమ్మడిగా పరిష్కరించే అంశాలపై చర్చ**

ముఖ్యమంత్రి చంద్రబాబుతో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో వీరిరువురూ సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారంతో పరిష్కరించాల్సిన పలు అంశాలను భేటీలో ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో

## కాంగ్రెస్ తీరు దుర్మార్గం



కరీంనగర్ పట్టణ మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించిన తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకుందని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్



# మునిసిపాలిటీల విలీనం రాజ్యాంగబద్ధమేనా?

**అన్ని అంశాలను సరిచూసే విలీనం చేశారా?**

**ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న**

**కౌంటర్ దాఖలు చేస్తాం**

**ప్రస్తుత దశలో కోర్టులు**

**జోక్యం చేసుకోలేవు: సర్కారు**

**స్టే జారీకి కోర్టు నిరాకరణ**

హైదరాబాద్ శివారుల్లోని 27 మున్సిపాల్టీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసిన అంశం హైకోర్టు ముంగిటకు చేరింది. వాటిని విలీనం చేస్తూ తెలంగాణ మున్సిపాల్టీల(సవరణ) చట్టం-2026ను నోటిఫై చేసే ముందు అన్ని అంశాలను సరిచూశారా? అని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. రాజ్యాంగంలోని 243 (క్యూ)(2)లో పేర్కొన్న జనాభా పరిమాణం, జనసాంద్రత, వ్యవసాయేతర ఉద్యోగిత శాతం, స్థానిక పరిపాలన వల్ల సమకూరే రెవెన్యూ, ఆర్థిక సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించారా? అని అడిగింది. విలీనం రాజ్యాంగబద్ధంగానే జరిగిందా? అని ప్రశ్నించింది. శివారు మున్సిపాల్టీలను విలీనం చేస్తూ తీసుకొచ్చిన సవరణ చట్టాన్ని కొట్టేయాలని కోరుతూ తుక్కుగూడకు చెందిన ఆర్.లక్ష్మణ్,

## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

**సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు**

**అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు**

**పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది**



మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది.

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

**వరి బోనస్ బకాయిలను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులు విడుదల**

**ఇప్పటి వరకు రూ.1,939.58 కోట్ల బోనస్ నిధులు చెల్లింపు**



రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

# హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?'

**చంద్రబాబును పలకరించిన గేట్స్**





**డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా**

**ఆర్టీజిఎస్‌ను బాబుతో కలసి సందర్శించిన గేట్**

**టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ**

## పౌరసేవల తీరు ప్రశంసనీయం

డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్‌గేట్స్ తెలుసుకున్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్‌ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ కితాబిచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు గేట్స్‌కు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపె

నంది పత్రిక



# అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది. ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరఫున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. పోలీసుల తరఫున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అంబటి రాంబాబు లాటరీ పేరుతో డబ్బులు వసూలు చేసి మోసం చేశారని... పూర్తి స్థాయి విచారణ కోసం పోలీస్ కస్టడీ అవసరమని కోర్టును కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్, పోలీస్ కస్టడీ పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేశారు. ఈ కేసులో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# పౌరసేవల తీరు ప్రశంసనీయం

ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరునూ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్‌గేట్స్ ప్రశ్నించగా.. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా ఈ సందర్భంగా బిల్‌గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, దయాబెటిస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ 'నైస్' అంటూ కొనియాడారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్‌స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం వివరించారు. అందుకు బిల్‌గేట్స్ 'గ్రేట్' అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్‌గేట్స్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ కొనియాడారు.

## మహిళలకు మరోసారి భారీ కానుక ఇచ్చిన నితీశ్ కుమార్

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళలకు శివరాత్రి కానుకను అందించారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన మహిళల ఖాతాల్లో రూ.10 వేల చొప్పున నేరుగా జమ చేశారు. తమ ఖాతాల్లో డబ్బు జమ కావడంతో మహిళలు ఖుషీగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఇలాగే మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేశారు. ఆ డబ్బు ప్రభావంతో మహిళలు పెద్ద ఎత్తున ఓటు వేసి బీజేపీ-జేడీయూ కూటమికి భారీ మద్దతు తెలిపారు. ఫలితంగా ఎన్డీయే కూటమి 202 స్థానాలు కైవసం చేసుంది. నితీశ్ మరోసారి సీఎం అయ్యారు. ఇప్పుడు శివరాత్రి పండుగ సమయంలో మళ్లీ ఖాతాల్లో రూ.10 వేలు జమ కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహిళల సంక్షేమం విషయంలో నితీశ్ ఎప్పుడూ ముందుంటారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?'

గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు. సోమవారం ఏపీ పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్.. అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిల్ గేట్స్‌ను ఆహ్వానించారు. చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?' అంటూ సీఎం చంద్రబాబును అడిగారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి.. తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు. ఆపై రియల్ టైమ్ గవర్నెన్స్ సేవలను బిల్ గేట్స్ పరిశీలించారు. ఆపై బిల్ గేట్స్ సహా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సాంకేతిక సాగు సహా తదితర ప్రాజెక్టుల గురించి వివరించనున్నారు సీఎం, అధికారులు. ప్రత్యేకించి గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు గురించి సర్కార్ వివరించనుంది. సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత, అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్య కుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, పొంగూరు నారాయణ హాజరయ్యారు. అలాగే, వివిధ శాఖల విభాగాధిపతులు వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు.

# కాంగ్రెస్ తీరు దుర్మార్గం

తట్టుకోలేకపోతోందని పేర్కొన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. బలం లేని చోట కూడా కాంగ్రెస్ కుట్రలకు తెరలేపిందన్నారు. ప్రలోభాలతో కార్పోరేటర్లను వశపరచుకునే ప్రయత్నం చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నీతిమాలిన పనులను ఆయన తప్పుపట్టారు. కాగా, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ దక్కించుకుంది. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఆ పార్టీ నేత కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కూడా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు అనే వ్యక్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మేయర్ పదవిని సాధించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు.

## నేడు ప్రధాని మోడీతో ఫ్రాన్స్ అధ్యక్షుడి భేటీ

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ మంగళవారం ప్రధాని మోడీతో భేటీ కానున్నారు. మాక్రాన్ భారత్ పర్యటన సందర్భంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపైనా, ప్రాంతీయ ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై చర్చలు జరపనున్నారు. రేపు మోడీ, మాక్రాన్‌లు ముంబయిలో కలవనున్నట్లు అధికారిక ప్రకటన తెలిపింది. మధ్యాహ్నం 3.15 నిమిషాల నుంచి 5.15 నిమిషాల దాకా ముంయిలోని లోక్‌భవన్‌లో ఇద్దరు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు.

## టెక్నాలజీ అనుసంధానంతో సుపరిపాలన

కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా కొన్ని చట్టాలనూ సరళతరం చేసేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్ టైమ్ గమర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఆటోమేషన్ దిశగా అడుగులు వేయాలని, ప్రజల్లో డిజిటల్ లిటరసీ పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చాక కూడా చెల్లింపులు, ఇతర ప్రభుత్వ సేవల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రాకూడదన్నారు. ప్రభుత్వంలోని 8.20 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు విధులను సమర్థంగా నిర్వహించేలా సామర్థ్యాలను పెంచుకునే శిక్షణ పొందాలన్నారు. పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల్లో అమలవుతున్న అత్యుత్తమ ప్రమాణాలను అన్ని పథకాలు, కార్యక్రమాల్లో అనుసరించాలని అధికారులకు సీఎం సూచించారు. దీనివల్ల ప్రభుత్వంపై ప్రజల్లో మంచి అభిప్రాయం కలుగుతుందన్నారు. అన్నా క్యాంటీన్లలో వడ్డించే ఆహారం మరింత రుచికరంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో భోజనాలు మరింత మెరుగుపరచాలని చెప్పారు. అన్ని వసతి గృహాల్లోనూ అత్యుత్తమ ప్రమాణాలతో ఆహారం అందేలా చూడాలన్నారు. మహిళలపై నేరాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ సామర్థ్యాన్ని పెంచాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న చర్యలను ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని హోం శాఖకు సూచించారు.

**ప్రజెంటేషన్ భేష్** గట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ పర్యటన సందర్భంగా ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులు ఇచ్చిన ప్రజెంటేషన్‌పై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, పీపుల్స్ పర్‌సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏపీఏఐ సెర్చ్‌బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టులపై చూపిన ప్రజెంటేషన్స్ బిల్ గేట్స్‌ను ఆకట్టుకున్నాయని చంద్రబాబు సంతోషంగా చెప్పారు.

# మునిసిపాలిటీల విలీనం రాజ్యాంగబద్ధమేనా?

రాజమోని రాజు తదితరులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఎల్. రవిచందర్ వాదిస్తూ విలీనం రాజ్యాంగబద్ధంగా జరగలేదని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (క్యూ), 243(యూ)లోని నిబంధనలను ప్రభుత్వం పాటించలేదని పేర్కొన్నారు. విలీనంపై ఇప్పటికే చట్టం వచ్చినంత మాత్రాన రాజ్యాంగ వ్యతిరేక చర్యలు చట్టబద్ధమైపోవని తెలిపారు. గ్రామీణ లక్షణాలు ఉన్న ప్రాంతాలను కూడా కోర్ అర్బన్ ప్రాంతంలో కలపడం సరికాదన్నారు. అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి వాదిస్తూ.. మున్సిపాలిటీల విలీనాలు చట్టబద్ధమైపోయాయని, వాటిని అసెంబ్లీ చట్టాన్ని ఇప్పటికే ఆమోదించిందని పేర్కొన్నారు. ఆ చట్టం చేయడానికి రాష్ట్ర శాసనవ్యవస్థకు శాసనాధికారం ఉందా? లేదా? మాత్రమే చూడాలని, శాసనాధికారం ఉంది అనుకున్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని పేర్కొన్నారు. విలీనం చేసేముందు ఆర్టికల్ 243 (క్యూ)(2) ప్రకారం కసరత్తు జరిగిందా? లేదా? అన్న వివరాలను కౌంటర్‌లో తెలియజేస్తామని తెలిపారు.విలీనం సంపూర్ణ చట్టంగా మారిన ప్రస్తుత దశలో జోక్యం చేసుకోరాదని పేర్కొన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది సమాధానం ఇస్తూ.. అసెంబ్లీకి అధికారం ఉందా, లేదా అన్నది ఇక్కడ సమస్య కాదని, చేసిన చట్టం రాజ్యాంగ బద్ధమా, కాదా అన్నదే ముఖ్యమని తెలిపారు. త్వరలోనే జీహెచ్ఎంసీకి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ఉందని, ఎన్నికలను నిలిపేయడం తమ అభిమతం కాదని, అక్రమ విలీనం కొనసాగకూడదని పేర్కొన్నారు. స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం 4వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# చంద్రబాబుతో తెలంగాణ మంత్రి తుమ్మల భేటీ

రోడ్లు, సాగునీరు, రైల్వే లైన్లు వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తుమ్మల అభిప్రాయపడ్డారు. చంద్రబాబును కలిసిన అనంతరం తుమ్మల విలేకరులతో మట్లాడుతూ.. సరిహద్దులోని ఖమ్మం జిల్లాకు చెందిన రహదారులు, రైల్వేలకు సంబంధించిన ఉమ్మడి అంశాలపై సీఎం చంద్రబాబుతో మాట్లాడానని తెలిపారు. పోలవరం కోసం ఏడు మండలాలు ఏపీకి బదిలీ చేశారని, ఇప్పుడు భద్రాచలం నుంచి తెలంగాణకు వెళ్లాలి అంటే ఐదు ఏపీ గ్రామాల మీదుగా వెళ్లాల్సి వస్తోందని, వాటిని తెలంగాణలో తిరిగి కలపాలని కోరామని చెప్పారు. తిరుమలలో తెలంగాణ భవన్ నిర్మాణం కోసం 5 ఎకరాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. తన ప్రతిపాదనలు పరిశీలిస్తామని చంద్రబాబు చెప్పారన్నారు. అమరావతి ప్రతిష్టాత్మక రాజధానిగా నిలవాలని కోరుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో వీరిరువురూ సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారంతో పరిష్కరించాల్సిన పలు అంశాలను భేటీలో ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో రోడ్లు, సాగునీరు, రైల్వే లైన్లు వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తుమ్మల అభిప్రాయపడ్డారు. చంద్రబాబును కలిసిన అనంతరం తుమ్మల విలేకరులతో మట్లాడుతూ.. సరిహద్దులోని ఖమ్మం జిల్లాకు చెందిన రహదారులు, రైల్వేలకు సంబంధించిన ఉమ్మడి అంశాలపై సీఎం చంద్రబాబుతో మాట్లాడానని తెలిపారు. పోలవరం కోసం ఏడు మండలాలు ఏపీకి బదిలీ చేశారని, ఇప్పుడు భద్రాచలం నుంచి తెలంగాణకు వెళ్లాలి అంటే ఐదు ఏపీ గ్రామాల మీదుగా వెళ్లాల్సి వస్తోందని, వాటిని తెలంగాణలో తిరిగి కలపాలని కోరామని చెప్పారు. తిరుమలలో తెలంగాణ భవన్ నిర్మాణం కోసం 5 ఎకరాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. తన ప్రతిపాదనలు పరిశీలిస్తామని చంద్రబాబు చెప్పారన్నారు. అమరావతి ప్రతిష్టాత్మక రాజధానిగా నిలవాలని కోరుకుంటున్నామన్నారు.

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా 2025-26లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రెండు లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం కలగనుంది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం, సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం వరి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్న విషయం తెలిసిందే. కనీస మద్దతు ధరకు ఈ రూ.500 అదనం. బకాయిల చెల్లింపుతో రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోస్వామి అమ్మవార్ల రథోత్సవం వైభవంగా నిర్వహణ





### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పర్యవేక్షణలో ఘనంగా రథోత్సవం

**శ్రీశైలం ఫిబ్రవరి 16 (నంది పత్రిక)** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల రథోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవోపేతంగా, కనుల పండుగగా నిర్వహించబడింది. వేలాది మంది భక్తులు పాల్గొని "హర హర మహాదేవ" నినాదాలతో క్షేత్రాన్ని మార్మోగించారు. ఉత్సవ మూర్తులైన స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలతో రథంపై ప్రతిష్ఠించి ఆలయ ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రథోత్సవానికి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి కార్యక్రమాలు ఆగమశాస్త్ర విధానానుసారం నిర్వహించబడ్డాయి. రథాంగబలి కార్యక్రమంలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నం రాశి)లను సాత్వికబలిగా సమర్పించడం జరిగింది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను రథంపైకి వేంచేబు చేయించి వేదఘోషాలు, మంగళవాయిద్యాలు, శివనామస్మరణల మధ్య రథోత్సవం ప్రారంభమైంది. భక్తులు హారతులతో, జైజైధ్వనులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని శాస్త్రోక్త విశ్వాసం. రథోత్సవాన్ని పురస్కరించుకొని రథాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. బంతి, చామంతి, గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని, గ్లాడియోలస్, కార్నియా, ఆస్టర్స్ తదితరంగా మొత్తం 11 రకాల సుగంధ పుష్పాలతో రథాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. రాత్రివేళ వెలుగుల కాంతుల్లో రథం మరింత ఆకర్షణీయంగా కనువిందు చేసాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి రథోత్సవ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవ మార్గమంతా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించబడింది. ట్రాఫిక్‌ను సమర్థవంతంగా మళ్లిస్తూ భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ వివిధ శాఖల మధ్య సమన్వయం చేస్తూ సేవా కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. భక్తులకు అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదాల పంపిణీ, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ రథోత్సవం శ్రీశైల క్షేత్ర మహిమను మరింత చాటిచెప్పింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని దైవానుగ్రహం పొందారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపట్టిన విస్తృత ఏర్పాట్లతో ఉత్సవం విజయవంతంగా ముగిసింది.



# ప్రశాంతంగా ముగిసిన పాగ అలంకరణ...





**కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ....**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా**

**క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా ఎస్పీ.....**

శ్రీశైలం ఫిబ్రవరి 16(నంది పత్రిక) నంద్యాల జిల్లాలోని మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు జరుగుచున్న బ్రహ్మోత్సవాలలో లింగోద్భవ సమయంలో నిర్వహించే పాగాలంకరణ అత్యంత అరుదైన, పవిత్రమైన సేవ. స్వామివారిని పెళ్లికుమారుడిగా భావిస్తూ, గర్భాలయ విమాన శిఖరం నుండి ముఖ మండపం వరకు సుమారు 365 మూరల ప్రత్యేక వస్త్రాన్ని (పాగా) సమర్పించి అలంకరిస్తారు. ఇది శివకేశవుల అనుసంధానానికి, శుభసూచకానికి ప్రతీక. ఈ కార్యక్రమానికి గుడి లోపలి పరిసరాలలో సుమారు 8,000 మంది భక్తులు హాజరయ్యేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. పాగా అలంకరణ అనంతరం భక్తులు ఒక్కసారిగా నిష్క్రమణ మార్గాల ద్వారా బయటికి వచ్చే సందర్భంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది.

అనంతరం భక్తులు శ్రీశైల క్షేత్రం నుండి వారి గమ్యస్థానాలకు ఒకసారిగా బయలుదేరుచున్న సమయంలో వారికి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అన్ని ట్రాఫిక్ ప్రదేశాలను సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణ చేస్తూ తెల్లవారుజామున నాలుగు గంటల వరకు 60 శాతం వాహనాలు క్షేమంగా శ్రీశైల క్షేత్రం నుండి బయటకు పంపించడం జరిగింది.







# నెల రోజుల పాటు ఎముకలు,కీళ్ళ ఉచిత ఓ.పి. వైద్య సేవలు

**రంజాన్ మాసం పురస్కరించుకుని ఉచిత వైద్య సేవలు ప్రశంసనీయం:**

**మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్**

**ప్రముఖ ఎముకలు, కీళ్ల నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ వైద్య సేవలు అందిస్తారు**

**పద్మావతి నగర్ జి.ఎస్.ఆర్.ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు**

**ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రెడ్డి**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 16 ( నంది పత్రిక ) పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఈనెల 18వ తేదీ నుండి వచ్చే నెల రంజాన్ పండుగ వరకు స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న జి ఎస్ ఆర్ ఆసుపత్రిలో ప్రముఖ ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలందరికీ ఉచిత ఓపి వైద్య సేవలు అందిస్తారు. ఈ ఉచిత వైద్య సేవల పోస్టర్స్ ను సోమవారం రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మహమ్మద్ రఫీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరీఫా బాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని డాక్టర్ మహమ్మద్ రఫీ ఉచిత వైద్య సేవలు నెలరోజులపాటు అందించడం ప్రశంసనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలు

ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో పలువురు వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు.




# మహానందిలో వైభవంగా ప్రారంభమైన అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలు







**ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

మహానంది, నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 16 ( నంది పత్రిక ). నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన "అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన (బండలాగుడు పోటీలు)" ఈరోజు అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈ రోజు పవిత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో, శ్రీ కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వర స్వామి వారి సన్నిధిలో, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ 'అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన'ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఒంగోలు జాతి ఎద్దులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని. మన రైతు సోదరులు తమ బిడ్డలకంటే మిన్నగా పెంచుకున్న ఈ పశుసంపదను ప్రదర్శించడం, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటమే అని అన్నారు. రైతు రాజ్యమైన మన రాష్ట్రంలో వ్యవసాయానికి, పాడి పరిశ్రమకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక మరియు క్రీడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని. ఈ బండలాగుడు పోటీలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, మన రైతుల్లో ఉన్న పట్టుదలను, పౌరుషాన్ని చాటిచెప్పడానికి ఒక వేదిక అని. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి రైతు సోదరుడికి, వారి ఎద్దులకు నా శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మహానంది ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని , కొట్టాల శివనాగిరెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, రాజేష్, సురేష్, గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా), నాగేశ్వరరావు, అడ్వకేట్ ఖలీల్, బుగ్గ రాముడు మరియు భారీ సంఖ్యలో రైతులు, భక్తులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.







# శ్రీ కృష్ణ దేవరాయలు జన్మ దిన వేడుకలు.



బేతంచెర్ల ఫిబ్రవరి 16 ( నందిపత్రిక ). బేతంచెర్ల పట్టణం భారత్ బేకరీ దగ్గర గలబలిజ సంఘం వారి కార్యాలయంలో శ్రీ కృష్ణ దేవరాయలు 556 వ జన్మ దిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ బలిజ నాయకులు అందరూ కలిసి ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన గురించి ప్రముఖ నాయకులు ఆయన సేవలు ఆయన చేసిన అభివృద్ధి, దేవాలయాల నిర్మాణాలు, మంచి పరిపాలన దక్షత, విజయ నగర సామ్రాజ్య విస్తరణ, తిరుమల తిరుపతి దేవస్థానాల అభివృద్ధి, కళా పోషకుడు, ఆంధ్ర భోజ బీరు దాంకితుడు ఐన శ్రీ కృష్ణ దేవరాయలు ఏలిన ప్రాంతాల అభివృద్ధి గురించి వివరించారు. తర్వాత మజ్జిగ పంపిణీ చేశారు. బేతంచర్ల ప్రజలందరూ మహా శివరాత్రి రోజు ప్రజలు మజ్జిగ పంపిణీ కార్యక్రమలో పాల్గొని మజ్జిగను స్వీకరించారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం.

బేతంచెర్ల ఫిబ్రవరి 16 ( నంది పత్రిక ). నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలము, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు, ఆరోగ్యవంతమైన పిల్లల కోసం, నులి పురుగులను నులిమేద్దాం-జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఫిబ్రవరి 17 వ తేదీ ( మంగళవారం) నాడు నిర్వహించాలని, సోమవారం పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. ఫజుల్ రహమాన్, బేతంచెర్ల నగర పంచాయతి కమీషనర్ డి. హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మారుతి, అర్బన్ మరియు రూరల్ కు సంబంధించిన డాక్టర్లు మరియు ఎఓ,జిఎస్ బ్ల్యూ ఎస్, డిప్యూటీ ఎంపీడీవో, ఆర్ డబ్ల్యూఎస్ మరియు కార్యాలయం సిబ్బంది అందరూ కూడా పాల్గొనడం జరిరింది.పిల్లలు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే, పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారన్నారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారు.ఆరోగ్యవంతమైన పిల్లల కొరకు నులి పురుగు నివారణకు అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చు అని అవగాహన కల్పించడం జరుగును. బేతంచెర్ల మండలం అర్బన్ 7500, రూరల్ 9000 మాత్రలు రావడం జరిగిందని తెలిపారు.ఫిబ్రవరి 17 వ తేదిన జరిగే నులి పురుగులను నులిమేద్దాం - జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంను జయప్రదం చేద్దాం అని పిలుపు నిచ్చారు.

# కష్టపడే విద్యార్థులకు విజయం లభిస్తుంది.

**లక్షం పెట్టుకొని క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎవ్వరూ ఆపలేరు.**

**బి-మ్యాట్ మెడికల్ ఒలింపియాడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మెరిసిన శ్రీ శాంతినికేతన్‌లి విద్యార్థులు**







నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 16 ( నంది పత్రిక ) కష్టపడే విద్యార్థులకు విజయం ఖచ్చితంగా లభిస్తుందని,లక్షం పెట్టుకొని క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాన్ని ఎవరూ ఆపలేరని శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మెన్ సుధాకర్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్‌లో ఉన్న శ్రీ శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు బి.మ్యాట్ మెడికల్ ఒలింపియాడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు.

ఈ పోటీ పరీక్షలో ఎనిమిదో తరగతి విద్యార్థి జె.సి. సంతోష్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, ఆరవ తరగతి విద్యార్థి మాబాషా రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ సుధాకర్ మాట్లాడుతూ విజేత విద్యార్థులను మెమెంటోలు, షీల్డ్స్ , ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల కృషిని ఆయన ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,** "కష్టపడి చదివే విద్యార్థులకు విజయం ఖచ్చితంగా లభిస్తుంది. లక్ష్యాన్ని పెట్టుకొని క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎవ్వరూ ఆపలేరు" అని విద్యార్థులను ప్రోత్సహించారు.అలాగే ఈ పరీక్షను విజయవంతంగా నిర్వహించిన ఐటీ సిబ్బందికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయానికి నిరంతరం మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం: కోమటిరెడ్డి

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లను ఈరోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన జీవిత కల అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. నల్గొండ తన జన్మభూమి అని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలోని ప్రతి గల్లీ తన గుండెచప్పుడు అని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రమాణస్వీకారం చేస్తుంటే... తన మనసు ఎంతో గర్వంతో నిండిపోయిందని అన్నారు. నల్గొండను దేశం గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. "రాజకీయాలకు తావు లేకుండా, మేము ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా చూడడమే నా బాధ్యత" అని మంత్రి ప్రకటించారు. "నాటి ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి స్మార్ట్ సిటీ నిర్మాణం వరకు... మీ కోమటిరెడ్డి ఎప్పుడూ మీ తోడుగానే ఉంటాడు. మనందరం కలిసి నవ నల్గొండను నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

# అంకెల గారడి కాదు అభ్యుదయ వారధి 3325 కోట్లతో రాష్ట్ర సమగ్ర బడ్జెట్

**పేదరికంపై సమరం అభివృద్ధిపై అక్షర రూపం**

**అన్నదాతకు భరోసా యువతకు ఉపాధి ఏపీ బడ్జెట్లో సామాన్యుడికి పెద్దపీట**

**మూలధన వ్యయానికి రికార్డు కేటాయింపులు**

**ఏపీ ప్రగతికి సరికొత్త బ్లూ ప్రింట్.**

**ఇది 'విజన్ డాక్యుమెంట్': బడ్జెట్‌పై హర్షాతిరేకం డోన్ ఎం ఎల్ ఏ కోట్ల**



నంది పత్రిక–డోన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ కాదు.. ఇది ఐదు కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే 'విజన్ డాక్యుమెంట్' అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశను, దశను చూపేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి ఈబడ్జెట్‌ను రూపొందించారని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రూ. 91,527 కోట్లు కేటాయించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

బీసీ సంక్షేమం: రూ. 51,021 కోట్లు

ఎస్సీ సంక్షేమం: రూ. 20,644 కోట్లు

ఎస్టీ సంక్షేమం: రూ. 9,190 కోట్లు

మైనార్టీ సంక్షేమం: రూ. 6090 కోట్లు

మహిళా, శిశు వికలాంగుల సంక్షేమం: రూ. 4,582 కోట్లు

అన్నదాతకు అండగా.. సాగునీటి ప్రాజెక్టుల వేగం

వ్యవసాయ రంగానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతూ రూ. 13,598 కోట్లు కేటాయించడమే కాకుండా, 'అన్నదాత సుఖీభవ' పథకానికి రూ. 6,600 కోట్లు కేటాయించడంపై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ. 800 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే రూ. 1,200 కోట్లతో రైతులను ఆదుకుందని, ఈ ఏడాది కూడా రూ.500 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే లక్ష్యంతో సాగునీటి రంగానికి రూ. 11,824 కోట్లు కేటాయించారు. ఇది గత ఏడాది కంటే రూ. 4,000 కోట్లు అధికం.

**విద్య, వైద్యం మరియు మౌలిక వసతులు**

రాష్ట్ర భవిష్యత్తు అయిన విద్యా రంగానికి రూ. 32,308 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం తన ప్రాధాన్యతను చాటుకుంది. యువతకు ఉపాధి కల్పించేలా రూ. 1,232 కోట్లు. వైద్యారోగ్యం: రూ. 11,936 కోట్లు. పేదల గృహ నిర్మాణానికి గత ఏడాది కంటే భారీగా పెంచి రూ. 6,357 కోట్లు కేటాయించారు. రాష్ట్ర అభివృద్ధికి కీలమైన మౌలిక వసతుల కల్పన కోసం రూ. 53,915 కోట్లు కేటాయించడం విశేషం. ఆర్థిక క్రమశిక్షణ కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు రూ. 20 లక్షల నుండి రూ. 45 లక్షల వరకు ఉచిత బీమా కల్పించే గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం ఒక విప్లవాత్మక నిర్ణయమని కొనియాడారు. గతంలో 12.3% ఉన్న అప్పుల వడ్డీని 9%కి తగ్గించి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తోందని తెలిపారు.విజన్ 2047 లక్ష్యంగా, పారిశ్రామికాభివృద్ధి, పర్యాటకం, పంచాయతీరాజ్ మహిళా సంక్షేమ రంగాలను బలోపేతం చేస్తూ రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి పునాది వేసిన గౌరవ ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద కేశవయ్య గౌడ్, రాఘవేంద్ర గౌడ్, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 18 న ప్యాపిలిలో 'బటర్ ఫ్లై' డివైడర్ లైట్ల ప్రారంభోత్సవం

**- రూ. 30 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో పనులు పూర్తి**



నంది పత్రిక –ప్యాపిలి ప్యాపిలి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బటర్ ఫ్లై డివైడర్ లైట్లను ఈ నెల 18వ తేదీన సర్పంచ్ లక్ష్మీదేవి ప్రారంభించనున్నారని ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి తెలిపారు.సోమవారం పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హయాంలో 2024 మార్చి 31న రూ. 30 లక్షల సి.ఎస్.ఆర్ నిధులు పంచాయతీకి జమ అయ్యాయని తెలిపారు. అప్పట్లో ఎన్నికల కారణంగా ఆ నిధులను ఖర్చు చేయలేకపోయామని వివరించారు. ప్రస్తుత డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి పంచాయతీ నిధులపై ఆరా తీయగా, ఈ నిధుల లభ్యత గురించి వివరించామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అభివృద్ధికి సహకరించమని సూచించడంతో, వెంటనే ఆ నిధులను బటర్ ఫ్లై లైట్ల ఏర్పాటుకు కేటాయించి పనులు పూర్తి చేశామన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నిజాముద్దీన్, పూజారి శ్రీనివాసులు, సంజామల శ్రీనివాసులు, రంగనాయకులు పాల్గొన్నారు.

# పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలు



నంది పత్రిక –డోన్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని చారిత్రాత్మక పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ క్షేమం కోసం ప్రార్థనలు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి జరిగిన అభిషేకాలు, ప్రత్యేక అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి అభివృద్ధి పథంలో సాగాలని ఆ మహాదేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. తీర్థప్రసాదాల పంపిణీ పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేసి గౌరవించారు. ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులతో ముచ్చటించి వారికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు, ఆధ్యాత్మికతను పెంపొందించడానికి కట్టుబడి ఉంది.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జనసేన–టిడిపి కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పని భారాన్ని తగ్గించాలంటూ నిరసన తెలిపిన కార్యదర్శులు



బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 16: విధి నిర్వహణలో పనిచేస్తున్న రెవిన్యూ కార్యదర్శులకు పని భారాన్ని తగ్గించాలని రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి సంఘం పిలుపుమేరకు బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమ వారం రెవెన్యూ కార్యదర్శిలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో రెవెన్యూ, జి ఎస్ డబ్ల్యూ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల గ్రౌండ్ లెవెల్ లో పనిచేస్తున్న రెవెన్యూ కార్యదర్శిలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపిస్తున్నారు. డిపార్ట్మెంట్ జాబ్ చార్ట్ ప్రకారం ఏ జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలో స్పష్టత లేకుండా ఒకపక్క రెవెన్యూ వారు మరోపక్క డిఎస్డబ్ల్యు అధికారులు ఎవరికివారు వారు చెప్పిన పనులు చేయాలన్న ఒత్తిడి చేయడంతో చాలామంది రెవెన్యూ కార్య దర్శిలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను ఇప్పటికే రాష్ట్ర రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో రెవెన్యూ కార్యదర్శిల సంఘం ఆదేశాల మేరకు ఆందోళన కార్యక్రమంలో భాగంగా జనవరి 12వ తేదీన వర్క్ టు రూల్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ సంఘం ఆదేశాల మేరకు ఉన్నతాధికారులకు తెలియజేసి వర్క్ టు రూల్ విధాదాన్ని అమలు చేస్తూ ఉంటే, కావాలని కొంతమంది అధికారులు నోటీసులు ఇవ్వడం బలవంతంగా రాత్రి పగలు లేకుండా సెలవు రోజుల్లో పండుగ రోజుల్లో కూడా పనిచేయాలని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంటున్నారు. ఈ విధంగా గ్రామ రెవెన్యూ కార్యదర్శిలను ఇబ్బందులకు గురి చేస్తున్న కారణంగా, వర్క్ టు రూల్ అమలు చేస్తామని చెప్పిన అప్పటి అధికారులు స్పందించకపోతే రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఏ కార్యచరణకు పిలుపునిచ్చిన చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతినెల ఒకటో తేదీ ఆదివారం సెలవు రోజు వస్తే ముందు రోజే పింఛన్ల పంపిణీ కార్యక్రమం పెట్టడం తర్వాత సెలవు రోజున సెలవు తీసుకునేలా ముఖ్యమంత్రి చెబుతూ ఉంటే రోజువారి విధుల సర్వే విషయంలో అధికారులు మాత్రం టైం తో సంబంధం లేకుండా రాత్రులు పగలు, సెలవు రోజుల్లో కూడా విధులు నిర్వహించాలని ఒత్తిడి చేయడం, చూస్తుంటే కావాలని ఉద్యోగులను కూటమి ప్రభుత్వానికి దూరం చేయడానికి కుట్ర జరుగుతుందని, అలాగే గత ప్రభుత్వంలో జరిగిన ఈ సర్వేలో పాసుపుస్తకాల లో జరిగిన తప్పుల విషయంలో సరి చేయకుండా మరలా అవే పుస్తకాలను ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగం ఉండదని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ కార్యదర్శిల సంఘం జనవరి 10వ తేదీన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే తప్పులు తడకలుగా ఉన్న పాసు పుస్తకాల పంపిణీని నిలుపుదల చేసి సరిచేసిన తర్వాతనే రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి మంచి ఆలోచనతో నిర్ణయం తీసుకొని అధికారులను ఆదేశిస్తే సీఎం ఆశయాలు నెరవేరకుండా వీఆర్వోలకు రైతుల నుండి సమాచారం తీసుకోవడానికి తప్పులు సరి చూడడానికి కావలసిన టైం ఇవ్వకుండా మరల అధికారులు గత ప్రభుత్వంలో జరిగిన తప్పుని సరి చేయకుండా మరల మాతో తప్పులు చేయించి రైతులకు తప్పులు తడకలుగా ఉన్న పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తే రైతులు కూడా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం జరుగుతుందని అన్నారు. గ్రౌండ్ లెవెల్ లో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని మీ సర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు కరెక్టుగా తెలియాలంటే వీఆర్వోలకు సర్వేలకు కావాల్సిన సమయం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు, సంత జుటూరు, పార్నపల్లె,బి కోడూరు, గాలి చెన్నయ్యపాలెం గ్రామాలకు చెందిన రెవెన్యూ కార్యదర్శిలు నాగార్జున, నాగేశ్వరరావు, అబ్దుల్ కలాం, తిరుపాలు,ఈశ్వర్ పాల్గొన్నారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 25వినతులు.

**కమిషనర్ ఎన్. మౌర్య.**



తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 నంది పత్రిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 25 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 6 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ కమిషనర్ ను కోరారు. కొరమేను గుంటలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని, రైల్వే కాలనీ లో గాంధీ, భగత్ సింగ్ విగ్రహాలను నిచ్చెన ఏర్పాటు చేయాలని, ఫ్లెక్సీలు ఎక్కువగా కడుతున్నారు చర్యలు తీసుకోవాలని, ఎస్వీయు ఫ్లైఓవర్ దిగిన తరువాత ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని, దండి మార్చ్ వంటిది ఏర్పాటు చేయాలని, శివజ్యోతినగర్ లో అనధికారిక నిర్మానాలపై చర్యలు తీసుకోవాలని, మంచినీళ్ళ కుంట వద్ద కర్మక్రియల భవనం మైంటైన్ చేయాలని, గొల్లవాణి గుంట గంగమ్మ గుడి వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, భవానీ నగర్ నందు యూడీఎస్ పైప్ లైన్ మరమ్మత్తు చేయాలని, నేతాజీ రోడ్డులో సెట్ బ్యాక్ లేకుండా చేస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, ఎస్.టి.వి. నగర్ భజన గుడి వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, హాతీరాంజీ మఠం కు చెందిన గాంధీ రోడ్డు, పూల మఠం వీధుల్లోని దుకాణ దారులు రోడ్లపైకి వచ్చి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, కోర్లగుంట మారుతీనగర్ మీ సేవ వద్ద కాలువలు పూడిపోయాయి శుభ్రం చేయించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# ఎగ్జిబిషన్ "శ్రీను"కు ఘన సత్కారం



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16. (నంది పత్రిక ):నంద్యాల పట్టణ ప్రథమనంది సమీపంలో రెండు నెలల పాటు ఎగ్జిబిషన్ కొనసాగించిన నిర్వాహకుడు శ్రీనును సోమవారం ఘనంగా సత్కరించారు.. సీనియర్ ఫోటోగ్రాఫర్ చింతలపల్లి వాసు ఆధ్వర్యంలో నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు టిడిపి సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు తదితరులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ లో అయోధ్య రామాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, శ్రీను ఎంతో సృజనాత్మకంగా ఆలయ నమూనాను ఏర్పాటు చేశారని, బాల రాముని ప్రతిమ ఈ ప్రాంత వాసులను ఎంతో అలరించిందని పేర్కొన్నారు... చింతలపల్లి వాసు మాట్లాడుతూ రామాలయ నమూనా రాముని విగ్రహం ఏర్పాటుతో ఎగ్జిబిషన్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందన్నారు. వందలాదిమంది సందర్శకులు ,చిన్నారులు ఆలయ నమూనాను ఆసక్తిగా తిలకించాలని పేర్కొన్నారు.... డాక్టర్ గెలివి సహదేవుడు బాల రాముని వైభవాన్ని , ఆలయ విశిష్టతలను వివరించారు.. ప్రజలలో భక్తి భావాన్ని పెంచిన ఎగ్జిబిషన్ నిర్వాహకులను అభినందించారు.టిడిపి నాయకుడు జిల్లెల్ల శ్రీరాములు మాట్లాడుతూ బాల రాముడు విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది ప్రజల సందర్శనార్థం ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు.

సన్మాన గ్రహీత శ్రీను మాట్లాడుతూ అయోధ్య రాముడిని చూసిన అనుభూతిని సందర్శకుల లో కలిగించాలనే భావనతో ఈ ఆలయ నమూనా ఏర్పాటు చేశామని అద్భుతమైన రీతిలో ప్రజాదరణ లభించడం తన అదృష్టం అన్నారు. తనను సత్కరించిన నంద్యాల వాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు... కార్యక్రమంలో పాలూరు సుబ్బారావు ,మారంశేషయ్య తదితరులు పాల్గొన్నారు



# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ డెవలప్మెంట్ సెల్ పై అవగాహన సదస్సు







**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16. (నంది పత్రిక ):**నంద్యాల లోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో 16-02-2026 న నిర్వహించిన ఒక వారపు సర్టిఫికేషన్ కార్యక్రమం "రియల్ వరల్డ్ అప్లికేషన్ల అభివృద్ధికి పైథాన్ ఫుల్ స్టాక్" గురించి సంక్షిప్త నివేదికను మీ ముందుకు తీసుకురావడం జరిగింది అని ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమం కోడ్ తంత్ర సంస్థ సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులకు పైథాన్ ఫుల్ స్టాక్ డెవలప్మెంట్లో పరిశ్రమకు అనుగుణమైన ప్రాయోగిక నైపుణ్యాలను అందించడం. రియల్ టైమ్ వెబ్ అప్లికేషన్ల అభివృద్ధి ప్రక్రియను పూర్తిస్థాయిలో అవగాహన చేయించడం ఈ శిక్షణ లక్ష్యం. ఈ శిక్షణలో పైథాన్ ప్రోగ్రామింగ్ మౌలికాలు, ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీలు బ్యాక్ ఎండ్ అభివృద్ధి విధానాలు, డేటాబేస్ నిర్వహణ, ఏపిఐ అభివృద్ధి మరియు అప్లికేషన్ డిప్లాయ్మెంట్ వంటి ముఖ్య అంశాలను వివరంగా బోధించారు.హ్యాండ్స్-ఆన్ సెషన్లు, లైవ్ కోడింగ్ మరియు రియల్ టైమ్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు.ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఇటువంటి పరిశ్రమ ఆధారిత సర్టిఫికేషన్ కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ నైపుణ్యాలు విద్యార్థుల ఉపాధి అవకాశాలను విస్తృత పరుస్తాయని, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. కెరీర్ డెవలప్మెంట్ సెల్ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. డీన్ సిడిసి డా. జే డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కోడ్ తంత్ర సంస్థతో భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణమైన శిక్షణ అందించామని, దీని ద్వారా విద్యార్థులు ఇంటర్న్షిప్లు, ప్రాజెక్టులు మరియు ప్లేస్మెంట్లను మరింత ఆత్మవిశ్వాసంతో స్వీకరించగలరని చెప్పారు. ఈ శిక్షణను సైలజ సమర్థవంతంగా నిర్వహించారు. ఆమె పైథాన్ ఫుల్ స్టాక్కు సంబంధించిన అంశాలను స్పష్టంగా వివరించి, విద్యార్థుల చురుకైన పాల్గొనడాన్ని ప్రశంసించారు. నిరంతర సాధన ద్వారానే నైపుణ్యాలు పెంపొందుతాయని సూచించారు.

# దళితులపై దాడులు ఎక్కువయ్యాయి:

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రాజేష్



**పాలకొల్లు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలిమండలం పెనుమర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన మాల మహానాడు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో దళితులపై దాడులు చేసి కాలువ లోను, గోదావరిలోనూ చంపి పడేస్తున్నారు ఇటువంటి వాటిపై చట్టం కఠిన చర్యలు తీసుకోవాలని ఇటువంటివి పునరావతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుమ్మాపు పెద్దిరాజు ను, పాలకొల్లు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా అన్నవరపు వెంకటరమణ ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండె నగేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు కర్ని జోగయ్య ,విప్పర్తి ప్రభాకర్, మోకా నరసింహారావు , జిల్లా కోశాధికారి ఏనుగుపల్లి చంద్రశేఖర్ , జిల్లా కార్యదర్శులు నల్లి జయరాజు, మర్రే సామ్యూల్, నల్లి నాగరాజు, పాలపర్తి కృపానాథ్, విప్పర్తి నవీన్, పొనుకుమట్ల వీరాస్వామి , కొయ్యే లక్ష్మణరావు , భూపతి లక్ష్మణ్, నరసాపురం డివిజన్ కార్యదర్శి కప్పల కోటేశ్వరరావు, యలమంచిలి మండల అధ్యక్షులు బుంగ జయరాజు , పాలకొల్లు మండల అధ్యక్షులు గుమ్మాపు రవిబాబు, ఆచంట నియోజక వర్గ యువజన అధ్యక్షులు కాకర చంద్రశేఖర్ , పోడూరు యువజన అధ్యక్షులు సరేళ్ళ రఘు , పాలకొల్లు నియోజకవర్గ సహాయ కార్యదర్శి సరేళ్ళ రామారావు , పాలకొల్లు నియోజక వర్గ యువజన కార్యదర్శి ఏలూరి రాజ్ కమల్, పాల్గొన్నారు



# భారత దేశ రైతులకు నష్టం కలిగించే అమెరికా, భారత్ ఒప్పందాలకు వ్యతిరేకంగా పోరాడండి.

## స్వేచ్ఛ మార్కెట్ పేరుతో మోడీ, అమెరికాతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 16 నంది పత్రిక:** స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల పేరుతో ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో చేసుకున్న ఒప్పందాలు భారతదేశంలోని వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం చూపుతాయని ,భారతీయ రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని అందువల్ల రైతులందరూ మోడీ అమెరికాతో చేసుకున్న ఒప్పందాలను వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు ప్రకటన ద్వారా కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఇప్పటికే దేశంలో రైతాంగం వాడే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగి, పండించిన పంటలకు ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరగక, అప్పుల పాలైన రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. . ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ తాజాగా అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వల్ల ఎలాంటి షరతులు సుంకాలు లేకుండా మొక్కజొన్న లు, పత్తి, సోయాబీన్, పండ్లు ఉత్పత్తులు దిగుమతి చేసుకోవడం వల్ల మనదేశంలో ఈ ఉత్పత్తుల పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా పోతుందన్నారు. ఈ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలు దెబ్బతిని కార్మికులు ఉపాధి కోల్పోతారన్నారు. అంతే కాకుండా పాల దిగుమతి చేసుకోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారి బతుకులు దుర్భరంగా మారుతాయి. మన ఎగుమతులపై అమెరికా సుంకాలు 18 శాతం విధించడం వల్ల నష్టం కలుగుతుందన్నారు. వీటికి తోడు 2025 విత్తన చట్టాన్ని తీసుకువచ్చి, కార్పొరేట్ కంపెనీలు అమెరికా గుప్పిట్లోకి విత్తన కంపెనీలు పోతున్నాయన్నారు. మార్కెట్ లు, సహకార సొసైటీలు, పంటల బీమా మొదలగు రంగాలను ప్రభుత్వం బాధ్యత నుండి తప్పించి కార్పోరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారన్నారు. రోజురోజుకు వ్యవసాయ రంగానికి కేటాయించి బడ్జెట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోతలు విధిస్తున్నారు. ఎరువుల సబ్సిడీలు తగ్గిస్తున్నారు. ధరల స్థిరీకరణ నిధి కేటాయింపుల్లో కోతలు విధిస్తున్నారు. ఫలితంగా రైతాంగం మద్దతు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల జరుగుతున్నదన్నారు. మన జిల్లాలో నేటికీ పప్పు శనగ పండించిన, మొక్కజొన్న, మినుములు, పెసలు పండించిన రైతులు మద్దతు ధరలు లేక, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. కావున రైతులందరూ అమెరికాతో మోడీ చేసుకున్న వ్యవసాయ ఒప్పందాలను రద్దు చేసే వరకు మరియు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవరకు రాజకీయాలకతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# జూలేపల్లిలో తితిదే ధార్మిక కార్యక్రమాలు



**గోస్పాడు. ఫిబ్రవరి 16. (నంది పత్రిక ):**గోస్పాడు మండలం జూలేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సాయి బాబా మందిరం నందు ఈనెల 17వ తేదీ మంగళవారం నుండి 21వ తేదీ శనివారం వరకు తెలుగు పండితులు డాక్టర్ దోనెపూడి నరేశ్ బాబుచే ధార్మిక ప్రవచనాలు, బాలకృష్ణ, రామకృష్ణ భజన మండలులచే భజన కార్యక్రమాలు శుక్రవారం ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త మండలిచే ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో నున్న సుబ్బరాయుడు, కత్తెరగండ్ల శివ, మంజుల రాముడు, మంజుల కుమార్, కేతేపల్లి వాణి, కుమ్మరి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ భవిష్యత్తుకు బ్లూప్రింట్ లాంటి బడ్జెట్







## రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం పెద్దలతో సమీక్ష సమావేశం

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## పేదలకు ఆర్థిక భరోసా అందిస్తున్న ప్రభుత్వం:ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 16(నంది పత్రిక):** ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్ & బీ గెస్ట్ హౌస్ నందు 20262027 ఆర్థిక సంవత్సర బడ్జెట్పై ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బడ్జెట్ గణాంకాల పుస్తకం మాత్రమే కాదు,కోట్లాది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విజన్ డాక్యుమెంట్.రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశా,దశా చూపించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టబడింది అని పేర్కొన్నారు.బడుగు,బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం,పరిశ్రమలు,సాగునీరు, విద్య, వైద్యం, పర్యాటకం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం వంటి రంగాల బలోపేతానికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రత్యేక కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు.మొత్తం రూ. 3,32,205 కోట్లతో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మరియు ఆర్థిక శాఖ మంత్రిని ఎమ్మెల్యే అభినందించారు.

**బడ్జెట్లోని ముఖ్య కేటాయింపులు:**

వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు
పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు
ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు రూ.27,719 కోట్లు
వ్యవసాయ విద్యుత్ సబ్సిడీకి రూ.11,000 కోట్లు
గృహ నిర్మాణ శాఖకు రూ.6,357 కోట్లు
వైద్య శాఖకు రూ.19,306 కోట్లు
పౌర సరఫరా శాఖకు రూ.3,821 కోట్లు
పురపాలక శాఖకు రూ.14,538 కోట్లు

అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,600 కోట్లు గత ప్రభుత్వం 12.3% వడ్డీతో అప్పులు చేయగా,కూటమి ప్రభుత్వం ఆ వడ్డీ రేటును 9%కు తగ్గించడం ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనమన్నారు.వ్యవసాయం,సాగునీరు, విద్య,వైద్య రంగాల బలోపేతంతో పాటు యువతకు ఉపాధి కల్పించే పెట్టుబడులను ఆకర్షించేలా బడ్జెట్ రూపొందించబడిందని పేర్కొన్నారు.విషన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే దిశగా ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.

**రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం సోదరులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే** విలేకరుల సమావేశం అనంతరం ఎమ్మిగనూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ముస్లిం సమాజ ప్రతినిధులు,మసీదు కమిటీ సభ్యులు,వివిధ శాఖల అధికారులతో కలిసి రంజాన్ మాసం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష నిర్వహించే ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**ప్రధానంగా:** మసీదుల పరిసరాల్లో పారిశుధ్యం మెరుగుపరచడం ప్రార్థన సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడడం

చట్టం మరియు శాంతి భద్రతల పరిరక్షణ
తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పన
రాత్రి సమయంలో అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు

వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా,ఆధ్యాత్మిక వాతావరణంలో జరగాలని,ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే** అలాగే మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత 18 నెలల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 201 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1.69 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించబడినట్లు తెలిపారు.ఇంకా మరిన్ని అర్హులైన వారికి సహాయం అందించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆసుపత్రి చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని,పేద ప్రజల ప్రాణాలను కాపాడే సంక్షేమ చర్యగా ప్రభుత్వం దీనిని అమలు చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కుర్నీ కార్పొరేషన్ చైర్మన్,బీసీ కార్పొరేషన్ డైరెక్టర్,ఏఎంసీ చైర్మన్,మండల మరియు పట్టణ కమిటీ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.మసీదు కమిటీ సభ్యులు,స్థానిక మైనారిటీ ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,ఏఎంసీ చైర్మన్,మండల మరియు పట్టణ కమిటీ నాయకులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి..

### జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా

**వైఎస్ ఆర్ కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16: నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ వారి తో పాటు డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడువివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

**ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు..అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబుళమ్మ, ఎంప్లాయిమెంట్ మరియు టూరిజం శాఖ అధికారి సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మంగళవారం 17 - 02 -2026

# రైతు బాగుంటే దేశం బాగుంటుంది



## ఎద్దుల పోటీలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**మహానంది ఫిబ్రవరి 16 (నంది పత్రిక):-** రైతు బాగుంటనే దేశం బాగుంటుందని రైతు సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖా మంత్రి ఫరూక్ అన్నారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని మహానందిలో సోమవారం రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు పోటీలను ఆయన ప్రారంభించారు.మంత్రి మాట్లాడుతూ ఎడ్ల యజమానులను ప్రోత్సహించేందుకే రాష్ట్రస్థాయి రైతు సంబరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఎద్దుల పోటీలు కేవలం సంప్రదాయ క్రీడ మాత్రమే కాకుండా,రైతులకు మరియు పశుసంవర్ధక రంగానికి మద్దతునందించే గొప్ప కార్యక్రమని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు,ఈ పోటీలు వ్యవసాయాన్ని, ఆరోగ్యవంతమైన పశు పోషణను,రైతుల ఆసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు.గ్రామీణ సంప్రదాయాలను,రైతుల అభివృద్ధిని, పశు సంవర్ధకాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.భక్తులు, రైతులు పాల్గొని ఉత్సాహంగా ఎద్దుల పందాలను తిలకించారు.ఈ కార్యక్రమంలో కొట్టాల శివ నాగిరెడ్డి ,మహానంది మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచర్ల శివ,మాజీ తెలుగుదేశం మండలాధ్యక్షుడు ఉల్లి మధు, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని ,కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి ,తెలుగుదేశం పార్టీ క్లస్టర్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, బిజెపి మహానంది మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్, యూనిట్ ఇన్చార్జి భాష్యం రాముడు గౌడ్ ,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు



# క్రీడాభివృద్ధికి టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఎల్లప్పుడు సహకారం అందిస్తారు

## విజేతలకు బహుమతులు అందజేసిన టీడీపీ యువ నాయకులు ఎన్. రాజారెడ్డి



**మంత్రాలయం , ఫిబ్రవరి 16, :-** క్రీడాభివృద్ధికి మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిచడం జరుగుతుందని టీడీపీ యువ నాయకులు ఎన్. రాజారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెట్నెహాళ్ళి గ్రామంలో భీరలింగశ్వర దేవర ను పురస్కరించుకుని టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సోమవారం ఈ టోర్నీలో గెలుపొందిన జట్లకు ఆయన చేతుల మీదుగా రూ. 25 వేలు నగదు , ట్రోఫీని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో , సీనియర్ నాయకుడు మేకల మల్లేష్, పెద్దలక్ష్మయ్య, డిలర్ గోపాల్, విద్యాకమిటి చైర్మన్ పరమేష్, గ్రామ అధ్యక్షులు నరసింహులు, వీరేష్, రామ్మూర్తి, రామాంజులు,హనుమయ్య, రామకృష్ణ, నాగరాజు, వెంకట్రామా గౌడ్, హనుమంతు, జయరాముడు, గ్రామ పెద్దలు, క్రీడా యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో రాయలసీమ యూనివర్సిటీకి అన్యాయం.

## ఆర్ యూ మౌళిక సదుపాయాల కల్పన, పరిశోధనా రంగ విద్యార్థుల ఆశలపై నీళ్లు.
## రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు కేటాయించాలి.
## ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్




**కర్నూలు నంది పత్రిక.....** కూటమి ప్రభుత్వం కేటాయించిన రాష్ట్ర బడ్జెట్ రాయలసీమ యూనివర్సిటీ కి తీవ్ర అన్యాయం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం యూనివర్సిటీలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ ఏర్పడి దాదాపు 18 సంవత్సరాలు గడుస్తున్న ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు మారిన వర్సిటీ రూపురేఖలు మారడం లేదని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధికి కేవలం 11.48 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, ఈ నిధులు ఏమాత్రం కూడా సరిపోవని అన్నారు. మౌళిక సదుపాయాల నిర్వహణ ఇబ్బందికరంగా ఉంటుందని, అదేవిధంగా పరిశోధనా రంగం కుంటుపడి, పరిశోధన రంగ విద్యార్థుల ఆశల, నిరాశలై యూనివర్సిటీ విద్యకు ప్రమాద ఘడియలు దాపరిచాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటి గురించి ఊసే లేదని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా యూనివర్సిటీకి 100 కోట్ల రూపాయలను కేటాయించాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను, ఉన్నతాధికారులను కలిసి విన్నపించినప్పటికీ, పట్టించుకోలేదని దుయ్యబట్టారు. నారా లోకేష్ అనేక సభల్లో ఉన్నత విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని, కర్నూలు జిల్లాను 'ఎద్యుకేషనల్ హబ్' గా మారుస్తానని అనేక సమావేశాలు, సదస్సులలో హామీ ఇచ్చి, ఆ హామీకి భిన్నంగా వివరిస్తున్నారని ఆరోపించారు.

కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే రాయలసీమ యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పన మరియు పరిశోధనా రంగాన్ని ప్రోత్సహించేందుకు 100 కోట్ల రూపాయల

నిధులను కేటాయించాలని, యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు అలీ,రాజు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో సమయపాలన పాటించని ప్రభుత్వ వైద్యులు




**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక ) ఫిబ్రవరి 16** కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ పి సమయం మార్పు కేవలం ప్రకటనకే పరిమితమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 11వ తేదీ నుంచి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వాసుపత్రిలో ఓపి సేవలు కొనసాగుతుందని ఆసుపత్రి పాలకమండలి పేర్కొంది. ప్రభుత్వ వైద్యులు సాయంత్రం నాలుగు గంటల వరకు ఆసుపత్రి ఓపీలో అందుబాటు అందుబాటులో ఉండాల్సి ఉండగా సాయంత్రం 3:30 గంటల సమయంలో ఒకరిద్దరు వైద్యులు మినహా ఎవరు ఆసుపత్రి ఓపీలో కనబడలేదు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు సమయ పాలన పాటించే విధంగా జిల్లా వైద్య శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 18న నంద్యాల జిల్లాకు వైయస్ షర్మిల రాక.

## ఉపాధి హామీ చట్ట పరిరక్షణ విజయవంతం చేద్దాం. డాక్టర్ మందుల రామకృష్ణ.



**సిరివెళ్ల (నంది పత్రిక)** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్రలో భాగంగా ఈనెల 18 వ తేదీన నంద్యాల జిల్లాకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రానున్నారని ఆ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు డాక్టర్ మందుల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అమలు చేసిన వి బి జి రామ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్రలో భాగంగా ఈనెల 18వ తేదీన నంద్యాల పార్లమెంట్ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కానాల పల్లెలో మధ్యాహ్నం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని అనంతరం సాయంత్రం సిరివెళ్లలో బస్సు యాత్రలో భాగంగా సభలో పాల్గొంటారని అందువలన ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం, మరియు రఫీ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ, బండ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నంది పత్రిక.....** కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కృష్ణగిరి మండలం చెంచు ఎర్రగుడి గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ, బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు..ముందుగా గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేసిన ఎంపీ, అనంతరం పోటీలను ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ క్రీడలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకలన్నారు...తాను,ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యాం కుమార్ పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కి పాటు పడుతున్నామన్నారు.. ఇక తన ఎంపీ నిధులతో రామలింగేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మండపం నిర్మిస్తానన్న ఎంపీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు...అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన ఎంపీ నాగరాజు కి గ్రామ టీడీపీ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికి, శాలువాలు, పూలమాలాలతో సత్కరించారు...



# ముత్తలూరు మలుపు వద్ద కారు బోల్తా.

## ఒకరికి తీవ్ర గాయాలు



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 16 (నంది పత్రిక):** మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలోని మలుపు దగ్గర కారుబోల్తా పడటంతో ఒకరికి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు సోమవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో అహోబిలం వైపు నుండి వస్తున్న కారు ముత్తలూరు టర్నింగ్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఒక్కసారిగా అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది అన్నారు. ఈ ప్రమాదంలో కారుడ్రైవర్ కి గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. ,నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.అహోబిలం బ్రహ్మోస్తావాలు ప్రారంభం అవుతున్న వేల భక్తులు వేలాదిగా తరలివస్తారని వాహనాలకు రోడ్డు మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అధికారులుచర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# నంది వాహన గ్రామోత్సవం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 16 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో సోమవారం సాయంత్రం నంది వాహన గ్రామోత్సవాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన అనంతరం సాయంత్రం నంది వాహన ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించగా, భక్తులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్మోహన్ తో పాటు చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఆలయ నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ తో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పురోహితులు పాల్గొన్నారు.



# ప్రాణదాతలకు ఘన సన్మానం

## ప్రాణాలకు తెగించి 36 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సాహస యోధులు మెహరాజ్, సమీర్ లను ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష ఘనంగా సన్మానించారు.



**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్ట వద్ద గల బహిరంగ ప్రదేశంలో ప్రజాసంఘాలు కుల సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు సిరివెళ్ల మండల కేంద్రంలో గల ప్రముఖుల సమక్షంలో మెహరాజ్ సమీర్లను పూలమాలలతో ఘనంగా సన్మానించి వారు. చేసిన సాహసాన్ని సభకు వివరించారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ ప్రమాదాలనేటివి అనుకోకుండా ఊహించకుండా హఠాత్తుగా జరుగుతాయని అయితే ఆరోజు బస్సు ప్రమాదం జరిగిన సమయంలో ఒకపక్క బస్సు తగలబెడుతూ భయత్పాతాన్ని కలిగిస్తున్న తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యువకులు ఇరువురు బస్సు అద్దాలను పగలగొట్టి మంటలు చెలరేగుతున్నప్పటికీ 36 మంది ప్రయాణికులను కాపాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అందరిలాగే వారు కూడా మాకెందుకులే అంటూ దూరం నుంచి చూస్తూ నిలబడి ఉంటే ఈరోజు 36 మంది ప్రాణాలు గాలిలో ఉండేవని తమ ప్రాణాలను సైతం లెక్కచేయక అర్ధరాత్రి సమయంలో బస్సు అద్దాలను పగలగొట్టి ప్రయాణికులను కాపాడి పదిమందికి ఇరువురు యువకులు ఆదర్శంగా నిలిచారన్నారు. అయితే ప్రభుత్వం మీరు త్యాగాలను మీరు సాహసాన్ని గుర్తించలేదన్న బాధ తనకు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 36 మంది ప్రాణాలను కాపాడిన యువకులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి మంచి అవార్డుతో పాటు రివార్డులను కూడా అందజేయాలని ప్రభుత్వాన్ని ఆయన సభాముఖంగా కోరారు. బీరువాల భాష ప్రసంగాన్ని విన్న సభలోని వారంతా ముక్తకంఠంతో భాష అభిప్రాయాశీతో ఏకీభవించా రు. కార్యక్రమంలో పలువురు కుల ప్రజా రాజకీయ పార్టీల నాయకులు సభ్యులు, సిరివెళ్ల జేఏసీ నాయకుడు నిజాముద్దీన్, జాకీర్ భాయ్, ఖాజా, మాల మహానాడు నాయకుడు చక్రవర్తి, రజకుల సిపిఎం నాయకుడు రామచంద్రుడు, సంగం నాయకుడు ఆమదాల రమణ, కోటపాడు లింగమ్మ, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, రఫీ, సలీం, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 16 :** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామని వైద్య శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఒకటి నుండి 19 సంవత్సరముల వయసు కలిగిన బాల బాలికలందరికి ఈ మాత్రలను పంపిణీ చేస్తారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల లో ఈ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని వైద్యాధికారి సవిత పేర్కొన్నారు. ఈ మాత్రలను వేసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చునని పేర్కొన్నారు.

# కమనీయం..మహానందీశ్వరుడి కళ్యాణం.





## భక్తులతో కిటకిటలాడిన మహానంది

**మహానంది ఫిబ్రవరి 16 (నంది పత్రిక):-** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానందీశ్వరుడు దంపతులకు కళ్యాణోత్సవాన్ని కనులు పండుగగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి కళ్యాణోత్సవం ప్రారంభమైంది. వేదపండితుల వేదమంత్రోత్సవాలనుతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించు కున్నాయి. వేలాదిమంది భక్తజనం మధ్య నూతన వధూవరులైన మహానంది తీసుకొని దంపతులు ముత్యాల తలంబ్రాలతో మురిసిపోయారు.ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి,కళ్యాణం దాతలు ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని,పండిత,అర్చక బృందం ముందుగా నూతన వధూవరులకు అలంకార మండపం నుంచి తీసుకొని వచ్చి రాజగోపురం ముందు ఎదుర్కోళ్ల ఉత్సవం చేపట్టారు.అనంతరం కళ్యాణ వేదిక వద్ద గణపతి పూజ, పుణ్యాహవాచనం,మాంగళ్య ధారణ పూజలు చేపట్టారు.వరుడు మహానందీశ్వరుని తరుపున గుండుపాపల,గుండంపాడు కు చెందిన పెళ్ళి పెద్దలు నిశ్చితార్ధం జరిపి ఆలయం నుండి వస్త్ర,పుష్ప,ఫల,తాంబూల,సహితముగా,ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలతో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి,దంపతులతో పాటు కళ్యాణ దాతలు చావలి బాల గుణేశ్వరరావు కామేశ్వరి దంపతులు,చావలి వెంకట సత్యనారాయణ మూర్తి అని జల దంపతులు,ఆగసత్య పురోహిత్ శృతి దంపతులు వేద,వాద్య ఘోషలతో భక్తుల శివపంచాక్షరీ హోరులో ఎదురు కోళ్ళు జరుపుకుని కళ్యాణ మంటపం చేరుకుని గణపతి పూజ పుణ్యాహవాచనం,పీఠార్చన,కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, కన్యాదానం చేశారు.శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల కళ్యాణ మహోత్సవం తెల్లవారుజామున 3.30నుండి 6.30 వరకు మూడు గంటల పాటు వైభవంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అన్నదానం..మహాదానం.భక్తులకు ఆహారం అందించడం ఎంతో పుణ్యం.





## శివరాత్రి సందర్బంగా మహానంది ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనంద రెడ్డి

**మహానంది ,నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 16 ( నంది పత్రిక)** మహాశివరాత్రి మహానంది బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఆహారం అందించడంలో అన్నదానం,మహాదానం అని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పవిత్ర క్షేత్రమైన మహానంది దేవస్థానం లో ఉన్న శ్రీ మహానందీశ్వర స్వామి , అమ్మవార్లను నంద్యాల మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మనందరెడ్డి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం కమ్మ సంఘం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మహానందిలో ఏర్పాటు చేసిన కమ్మవారి అన్నదాన సత్రాన్ని సందర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా లక్షలాది మంది భక్తులు మహానందికి తరలివస్తారని, వారికి సౌకర్యవంతంగా సేవలు అందించాలనే సంకల్పంతో కమ్మ సంఘం వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “అన్నదానం మహాదానం” అని, భక్తులకు ఆహారం అందించడం ఎంతో పుణ్యకార్యమని పేర్కొన్నారు. మహాశివరాత్రి వంటి పవిత్ర రోజున భక్తులతో కలిసి స్వయంగా అన్న ప్రసాదాన్ని స్వీకరించడం తనకు ఆనందాన్నిచ్చిందని తెలిపారు. భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు సమాజంలోని ప్రతి వర్గం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, కమ్మ సంఘం ప్రతినిధులు మరియు అనేక మంది భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల నడుమ జరిగిన ఈ కార్యక్రమం మహాశివరాత్రి ఉత్సవాలకు మరింత విశిష్టతను చేకూర్చింది.





# సమాదుల తోటలో భూస్థాపనకు అవకాశం కల్పించాలి

## ఆర్సిఎం చర్చి పాదర్ జోసఫ్ మంత్రి ఫరూక్ కి వినతిపత్రం అందజేసిన సంఘ పెద్దలు

## అధికారులతో చర్చించి న్యాయం చేస్తామన్న మంత్రి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో పిబ్రవరి 16 ( నంది పత్రిక )** నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి నూనెపల్లె వెళ్లే రోడ్డులో నాగులకట్ట సమీపంలోని ఆర్పిఎం చర్చకి సంబంధించి సమాధులతోలు (శ్మశాన వాటిలో ఏళ్ల తరబడిగా భూస్థాపన కార్యక్రమానికి వినియోగించుకుంటున్నామని, అయితే ఇటీవల రైల్వే అధికారులు శవాల భూస్థావనానికి అనుమతి నిరాకరించి ప్రవేశం లేదంటూ గేటుకు తాళాలు వేసి బోర్డును ఏర్పాటు చేసినట్లు నంద్యాల పరిశుద్ధ ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం (ఆర్సీఎం చర్చి) ప్యారిస్ ప్రీస్ట్ రెవరెండ్ పావర్ జెడి జోసఫ్, సంఘ పెద్దలు, సిస్టర్స్ పేర్కొన్నారు. ఉన్నఫలంగా శ్మశాన వాటికను మూసి వేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు. ఈమేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆరి సీఎం చర్చి ప్యారిస్ ప్రీస్ట్ రెవరెండ్ పాదర్ జోసెఫ్, సంఘ పెద్దలు, సిస్టర్స్ కలిసి సోమవారం రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి ఎన్ఎండీ పరూక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ స్పందిస్తూ అధికారులతో చర్చిస్తామని సంఘస్తులకు భరోసా ఇచ్చారు.




# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 65 ఫిర్యాదులు.



**కర్నూలు నంది పత్రిక.....** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) కల్లూరు పరిధిలో నా భార్య పేరు మీద ఉన్న ఒక ఎకర పొలం ను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవాలని నా పై దాడులకు ప్రయత్నిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, శిల్పా నందవనం కు చెందిన రిటైర్డు ఉద్యోగి భక్త వత్సలం ఫిర్యాదు చేశారు. 2) తెలంగాణ హై కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన గట్టి సుధాకర్ అలియాస్ డేవిడ్ రూ.2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, వెంకన్న బావి, బాలాజీ విలాస్ కు చెందిన భాస్కర్ నాయక్ ఫిర్యాదు చేశారు 3) నా స్నేహితులు ఇద్దరు కలిసి సిబిల్ స్కోర్ చెక్ చేస్తామని చెప్పి, డాక్యుమెంట్లు తీసుకొని , నా సంతకం ఫోర్జరీ చేశారని , శ్రీ రామ్ ఫైనాన్స్ నుండి నోటీసులు పంపించి చీటింగ్ చేశారని కర్నూల్ , వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు. 4) ఎలాంటి ఆధారాలు, ధ్రువ పత్రాలు లేకుండానే ఒక వ్యక్తి నాకు రూ.25 లక్షలు ఇచ్చానని, తిరిగి ఇవ్వాలని, రౌడీ మూకలతో కలిసి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని కర్నూల్ , ఎన్ఆర్ పేటకు చెందిన పారిక్ ఫిర్యాదు చేశారు. 5) కర్నూల్ లో దాని లోన్స్ లో నా పాన్ కార్డు నెంబరు ఉపయోగించుకొని లోన్ తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కిరణ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

6) ప్రవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి గూడూరు కు చెందిన సుధాకర్ రూ . 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు నాగప్ప వీధికి చెందిన రవిశంకర్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా గారు, సిఐలు మన్సరుద్దీన్ , విజయలక్ష్మి లు పాల్గొన్నారు.



# నులి.పురుగుల కార్యక్రమం:

## డాక్టర్ దేవసాగర్. జాయింట్ డైరెక్టర్:



**శిరివెళ్ల: (నంది పత్రిక)** సిరివెళ్లలో16వ తేదీ సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి పరిధి లోని అంగన్వాడి సెంటర్లను ప్రైవేటు పాఠశాలలను డాక్టర్ దేవసాగర్ జాయింట్ డైరెక్టర్ మరియు నులిపురుగుల కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మన అందరి బాధ్యత అని ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది మరియి ప్రజా ప్రతినిధుల సమన్వయ సహకారంతో 100% కవరేజ్ సాధించాలని పిలుపునిచ్చారు . ఫిబ్రవరి 17న అంటే మంగ్ల వారం రోజు జరిగే డీ వార్మింగ్ దే రోజున అంగనన్వాడి కేంద్రాలలో పాఠశాలలో విద్యార్థులు గైర్ హాజరు కాకుండా చూసుకోవాలని 1-19 సంవత్సరంలోపు పిల్లలందరికీ మాత్రలు ఇప్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.నులి పురుగుల నివారణ కార్యక్రమం సమాజంలో బాధ్యతగా భావించి ఆల్బెండజోల్ ఇప్పించటంవల్ల ఈ యొక్క నులిపురుగుల నుంచి వచ్చే ముప్పును తప్పించుకోవచ్చు అని తెలిపారు. కేవలం సంవత్సరానికి రెండుసార్లు ప్రతి పిల్లవాడికి ఆల్బెండ జోళ్ మాత్రలు ఇప్పించి పిల్లలందరినీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడానికి మనందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు

**మరియు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పరిశీలించి సూచనలు చేశారు.** ఆల్బెండజోల్ మాత్రలు సురక్షితమైన వని ఎటువంటి అపోహలు భయాలు లేకుండా అర్హులైన పిల్లలందరికీ అందరికీ ఆల్బెండ జోల్ మాత్రలు ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ కాంతారావు నాయక్ డాక్టర్ ఆంజనేయులు నాయక్ సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పి హెచ్ ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఐసిడిఎస్ సిబ్బంది ఉన్నారు.

## పదవులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవులు శాశ్వతం కాదని, తన నియోజకవర్గం అభివృద్ధి తనకు ముఖ్యమని ఆయన అన్నారు. తనకు పదవులు ఇవ్వకపోయినా పర్వాలేదని మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తే చాలని అన్నారు. కాగా, రాజగోపాల్ రెడ్డి ఇటీవలి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇవ్వాలని, ఆ హామీతోనే తాను పార్టీలోకి వచ్చానని ఆయన ఇటీవల వెల్లడించారు. తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని లేదంటే ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అడగబోనని, కానీ తనకూ ఒకరోజు వస్తుందని, ఆ రోజు లాక్కుంటానని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ఒక్కరే కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని, పార్టీలోని వారంతా శ్రమించారని అన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



## విరివిగా అన్నదానాలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 16:** అన్నదానం అంటే ఆకలితో ఉన్నవారికి నిస్వార్థంగా ఆహారాన్ని అందించడం. దీన్ని హిందూ సంప్రదాయాలలో మహాదానంగా పరిగణిస్తారు. ఎందుకంటే అన్నం పరబ్రహ్మ స్వరూపం అని నమ్ముతారు. ఈ సేవ ద్వారా ఆకలిని తీర్చడమే కాకుండా ప్రాణాలను సైతం నిలబెట్టే పుణ్యం లభిస్తుంది . ఇది దానాలు అన్నిటిలోనూ ఉత్తమమైనదిగా పేర్కొంటూ ఉంటారు. ఆకలిని తీర్చడం, ఆకలితో ఉన్నవారికి సేవ చేయడం ద్వారా జన్మజన్మల పుణ్యం లభిస్తుందని నమ్ముతారు.అన్నదానం చేయడం వల్ల ఆకలి నివారించడమే కాకుండా మానసిక తృప్తితో పాటు పుణ్యఫలం లభిస్తుందని, ఆహార సహాయం నిస్వార్థ ప్రేమను మానవత్వాన్ని చాటడంతో పాటు ఆధ్యాత్మికంగానే కాకుండా సామాజికంగా గొప్ప సేవ అని చెబుతారు. ఈ కోవలోనే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పుణ్యక్షేత్రాలలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రంలో కులమతాలకు అతీతంగా, ఆర్యవైశ్య సంఘాలు, బలిజ కులస్తులు, రెడ్డి సంఘాలతో పాటు, అనేకమంది అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వీరితోపాటు పుణ్యక్షేత్రంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో నిరాటంకంగా అన్నదాన కార్యక్రమం జరుగుతూ ఉంది. ఒక మహాశివరాత్రి సందర్భంలోనే కాక, అనునిత్యం కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో అన్నదానం జరుగుతూ ఉంటుంది. ప్రతి సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కూడా నా యన ఆశ్రమం నుండి పేదల ఆకలిని తీరుస్తూ ఉన్నారు. గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయాన్ని సందర్శించుకుని తిరుగు ప్రయాణంలో వచ్చే భక్తులకు కొండ మత్త వద్ద నారాయణపురం బ్రాహ్మణ చెరువు చైర్మన్ పాల శంకర్ అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతూ ఉన్నారు. కడమల కాలువ గ్రామంలోని శివనంది ఆలయంలో కూడా స్థానికుడైన కర్నాటి సుబ్బ లక్ష్మయ్య భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి సమీపంలో ఉన్న విష్ణు నంది ఆలయంలో కూడా అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. మహానంది మండలం పుట్టుపల్లె గ్రామానికి చెందిన చింతకుంట బాలిరెడ్డి ఆయన సతీమణి నాగలక్ష్మి పేరిట సొసైటీని ఏర్పాటు చేసి వారి కుమారులు చంద్రశేఖర రెడ్డి, లక్ష్మీ నాగిరెడ్డి, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పుట్టుపల్లి గ్రామ ప్రజలు మధుసూదన్ శివకుమార్,రాముడు, దుర్గ తదితరులు పాలుపంచుకున్నారు.

**ఉత్సాహభరితంగా వృషభరాజ పోటీలు** మహాశివరాత్రి సందర్భంగా ఓంకారం పుణ్యక్షేత్రంతో పాటు కడమల కాలువ గ్రామంలోని, శివ నంది విష్ణు నంది పుణ్యక్షేత్రాలలో వృషభరాజ పోటీలను నిర్వహించారు. ఉత్సాహభరితంగా భక్తులు ఈ పోటీలను తిలకించారు. గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

**నేడు హుండీ లెక్కింపు** మహాశివరాత్రి సందర్భంగా ఓంకార పుణ్యక్షేత్రంలో ఏర్పాటుచేసిన తాత్కాలిగా హుండీని మంగళవారం నాడు లెక్కించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ నిర్వహణాధికారి నాగప్రసాద్ చైర్మన్ అల్లె చెన్నారెడ్డి ప్రకటించారు.



# బండ లాగుడు పోటీని ప్రారంభించిన గౌరు చరిత రెడ్డి

**నంది పత్రిక గడివేముల** ఈరోజు గడివేముల మండలం గాడిగారేవుల గ్రామం భోగేశ్వరం లో శివరాత్రి పండగను పురస్కరించుకుని ఎద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించినా గౌరవ శాసన సభ్యులు పాణ్యం శ్రీమతి గౌరు చరిత రెడ్డి మరియు నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి పి.ఎ.సి.ఎస్ గడివేముల సింగిల్ విండో చైర్మన్ దేశం సత్య నారాయణ రెడ్డి. మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి మాజీ ఎం.పీ.పీ వంగల శ్రీనివాసరెడ్డి , మరియు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్యాపిలిలో వైభవంగా విశ్వేశ్వర స్వామి కల్యాణోత్సవం

## అలరించిన వృషభాల పోటీలు.. భారీగా తరలివచ్చిన భక్తులు



**నంది పత్రిక -ప్యాపిలి** మండల కేంద్రమైన ప్యాపిలి గ్రామంలో వెలసిన విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు పోటెత్తారు. కల్యాణం అనంతరం భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**పోటాపోటీగా వృషభాల ప్రదర్శన** ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వృషభాల లాగుడు పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి బలమైన గిత్తలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతాపాన్ని చూపాయి. హోరాహోరీగా సాగిన ఈ పోటీలలో మొదటి బహుమతి 15 వేలు అనంత పురం జిల్లా గుత్తి మండలం ఎంగన్న పల్లె, రెండవ బహుమతి10 వేలు నెలకొండ గ్రామం,మూడవ బహుమతి 8 వేలు బసినేపల్లి,నాల్గవ బహుమతి 6 వేలు కర్నూల్ జిల్లాలోని తుగ్గలిగ్రామం, ఐదవ బహుమతి 3 వేలు అనంత పురం జిల్లా పెద్దవడుగూర్ మండలం అప్పే చెర్ల గ్రామం,అరవ బహుమతి 2 వేలు నంద్యాల జిల్లా ప్యాపిలి గ్రామాల వృషభలు గెలుపొందాయి.ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు బోరెడ్డి కృష్ణా రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలు ముందుండి నడిపించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసిన దాతలు టమోటా చంద్ర, రాంమోహన్ యాదవ్, టమోటా జగన్, వరుణ్, తిమ్మరాజు, మౌలాలి, రాజారమేష్, రంగనాయకులు తమ వంతు సహకారాన్ని అందించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్యాపిలిలో ఇలాంటి ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి



## పీజీఆర్ఎస్‌కు 100 దరఖాస్తులు - రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 34 అర్జీలు స్వీకరణ జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్

**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 16(నంది పత్రిక):-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై మొత్తం 100 దరఖాస్తులు స్వీకరించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమా మహేశ్వరి తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ, ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు సరైన విధంగా కేటాయించాలని సూచించారు. నిర్ణీత సేవా ప్రమాణాల గడువు (ఎస్ఎల్ఏ) దాటి పోకుండా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని కూడా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే రీఓపెన్ అయ్యే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించాలన్నారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 34 అర్జీల స్వీకరణ..** భూసంబంధిత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్స్‌ను ఏర్పాటు చేసినట్లు డీఆర్ఓ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను



క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 34 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో అడంగల్ సవరణలకు సంబంధించినవి -8, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి - -3, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి - 4, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి - 17, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి - 2 అన్ని దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరిస్తామని డిఆర్ఓ స్పష్టం చేశారు.

# రంజాన్ ఏర్పాట్లపై మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఇమాముల సంఘం వినతి



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 16 ( నంది పత్రిక )** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, నంద్యాల జిల్లాలోని ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కోరుతూ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని జిల్లా ఇమాముల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాషా సిద్ధికి మాట్లాడుతూ ప్రార్థనల సమయంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని. వేసవి తీవ్రత దృష్ట్యా మసీదుల వద్ద త్రాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరచాలని మున్సిపల్ అధికారుల సమన్వయంతో మసీదుల పరిసరాల్లో పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణ మరియు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే అర్హులైన ఇమాములకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి ఫరూక్ దృష్టికి వినతి పత్రంలో కోరారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లాలో రంజాన్ ఏర్పాట్లపై తక్షణమే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని, విద్యుత్, నీరు, పారిశుధ్యం విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి, ఉపాధ్యక్షులు మౌలానా మహబూబ్ బాషా, మౌలానా ముర్తుజ, మౌల్వి రఫిక్, మౌల్వి అబ్దుల్లా, హాఫిజ్ అబ్దుల్ రెహమాన్, హాఫిజ్ రజాక్, హాఫిజ్ అబ్దుల్ మజీద్, మౌలానా జుబేర్, హాఫిజ్ మన్సూర్, హాఫిజ్ హిదయాత్, హాఫిజ్ అమీర్ తదితర ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# వైభావంగా యాగంటి ఉమామహేశ్వరుల కల్యాణోత్సవం

## భక్తులతో క్రిక్కిరిసిన కల్యాణ ప్రాంగణం

## యాగంటిలో వైభవంగా కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**బనగానపల్లె ఫిబ్రవరి 16నందిపత్రిక** యాగంటి ఉమామహేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు స్వామి అమ్మవార్లకు వైభవంగా కళ్యాణోత్సవము జరిపించారు. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులతో కళ్యాణ ప్రాంగణము కిక్కిరిసింది. అంతకు ముందు అర్ధరాత్రి లింగోద్భవ పూజల్లో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి దంపతులు గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేసారు. లింగోద్భవ పూజలు అనంతరం ఆలయ ఈవో, సహాయ కమిషనర్ డి పాండురంగారెడ్డి, ప్రత్యేకాధికారి సుధాకర రెడ్డిల పర్యవేక్షణలో ఆలయం దిగువన పెద్దకొనేరు సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణవేదిక వద్ద శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్ల ఉత్సవవిగ్రహాలను కొలువుదీర్చి ఆలయ, వేద పండితులు పూజారిమహేష్ శర్మ , కిషోర్ శర్మల మంత్రోచ్ఛరణాల నడుమ అత్యంత వైభవంగా కల్యాణం నిర్వహించారు . ఈ కళ్యాణోత్సవంలో ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వరరెడ్డి దంపతులు పాల్గొన్నారు. శ్రీ స్వామి వారి కల్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్యాపిలిలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయుల జయంతి వేడుకలు

## ప్రభుత్వ వేడుకగా ప్రకటించాలని బలిజ సంఘం డిమాండ్



**నందిపత్రిక -ప్యాపిలి** శ్రీకృష్ణదేవరాయలు తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప పాలకుడని, ఆయనను తాము ఆరాధ్య దైవంగా భావిస్తామని ఆలా సురేష్,గండికోట రమేష్, చిన్ని కృష్ణ, వీరాపురం రాము, కిషోర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ కళలు, సాహిత్యం మరియు ధర్మ పరిరక్షణలో రాయలవారు చేసిన కృషి అజరామరమని కొనియాడారు. సముదాయం వారు ఆయనను దైవ సమానంగా చూస్తారని గుర్తుచేశారు.

**ప్రభుత్వానికి విన్నపం** తెలుగు భాషకు, సంస్కృతికి రాయలవారు చేసిన సేవలను గుర్తించి, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వమే అధికారిక వేడుకలను నిర్వహించాలని, తద్వారా భావి తరాలకు రాయలవారి గొప్పతనాన్ని చాటిచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఆకుల శ్రీరాములు, పగడాల కృష్ణయ్య, సురేష్ బాబు, సంజీవ, రాము, సురేష్, శ్రీనివాసులు, హరి,రామకృష్ణ,సోము పాల్గొన్నారు.

# ఘనంగా భీరప్ప స్వామి దేవర పల్లకోత్సవం... ..

**మంత్రాలయం, ఫిబ్రవరి 16, :** మంత్రాలయం మండల పరిధిలోని చెట్నీహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ భీరలింగేశ్వర స్వామి దేవరను రెండు రోజు ఆలయ పూజార్ల ఆధ్వర్యంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం తెల్లవారుజామున చెట్నీహళ్లి గ్రామానికి చెందిన అల్లింగప్ప, పెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన యాత గిరప్ప, ఎమ్మిగనూరు మండలం మసీదుపురం గ్రామానికి చెందిన వన్నికెరప్ప స్వామి వార్ల కలసి మూడు పల్లకి లు రాత్రి తుంగభద్ర నది తీరాన కోలవై ప్రత్యేక పూజలు నిర్వహించారు .తుంగభద్ర నది నుంచి పల్లకిలు పారువేట ఉత్సవాలు నిర్వహించి గ్రామ పూర వీధుల్లో గూండా డోలు, సన్నా యి, మోళ తాళాలు, నృత్యాలు, ఆట పాటలతో దేవాలయం వరకు పల్లకోత్సవం ఘనంగా నిర్వ హించారు. అలాగే కుంభోత్సవం నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. రాత్రి మలిగే పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు దేవరకు వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వ హించారు.



# పకడ్బందీగా వందరోజుల ప్రణాళిక అమలు.

### ఎంఈఓ చిన్న మద్దిలేటి
### ఈ ఏడాది పది పరీక్షలు
### రాయనున్న 482 మంది విద్యార్థులు
### మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ
### వరకు పరీక్షలు నిర్వహణ

జూపాడుబంగ్లా :ఫిబ్రవరి: 16: (నంది పత్రిక) పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యముతో ముందుకు సాగుతున్నట్లు జూపాడుబంగ్లా ఎంఈఓ చిన్న మద్దిలేటి తెలిపారు. నూరు శాతం ఉత్తీర్ణతకు కసరత్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో వంద రోజుల ప్రణాళిక ప్రకడ్బందిగా అమలు జరుగుతుందన్నారు. మార్చి 16 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమై ఏప్రిల్ 1వ తేదీతో ముగిస్తాయని తెలిపారు. మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలలో 482 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ విద్యార్థుల సన్నద్ధత తీసుకున్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై ఎంఈఓ చిన్న మద్దిలేటి 'నంది పత్రిక' నిర్వహించిన ముఖాముఖిలో వివరించారు.

**ప్రశ్న:–** మండలంలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎంతమంది రాయనున్నారు.

**ఎంఈఓ:–** మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కలిపి 8 ఉన్నాయి. పదవ తరగతి చదువుతున్న 482 మంది విద్యార్థులు ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు.

**ప్రశ్న:–** వందరోజుల ప్రణాళిక ఏ విధంగా అమలు జరుగుతుంది. విద్యార్థుల ఉత్తీర్ణతకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

**ఎంఈఓ:–** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా అడుగులు వేస్తున్నాము .రెండు రకాల యాక్షన్ ప్లాన్లు తయారు చేసి అమలు చేస్తున్నాము. వందరోజుల ప్లానింగ్ తో జరుగుతుందిన్నారు. సబ్జెక్టు నిపుణులు తయారు చేసి ప్రశ్నపత్రాలు తీసుకొని పరీక్షలు నిర్వహిస్తున్నాము. రెండో శనివారం ఆదివారం కూడా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించే విధంగా చర్యల తీసుకున్నాము. ప్రతిరోజు ఉదయం 8 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అందరినీ పాస్ చేయించాలనే ఆలోచనతో బోధన సాగుతుంది.

**ప్రశ్న:–** పరీక్షలు ఎప్పటి నుంచి ప్రారంభం కానున్నాయి.




ఎంఈఓ:– పదోతరగతి పబ్లిక్ పరీక్ష మార్చి16వ తేదీ నుంచి మొదలై ఏప్రిల్ ఒకటవ తేదీతో ముగుస్తున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి 12:45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది.

**ప్రశ్న:–** పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

**ఎంఈఓ:–** చక్కగా కష్టపడి ప్రతిరోజు చదువుకోవాలి. పాఠశాల మానకుండా రావాలి. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలి. ఎప్పుడు చెప్పిన పాఠాలు అప్పుడే రాసుకుని చదవాలి. మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి.

## 18 న యాగంటి శివదీక్ష విరమణ

### దీక్ష విరమణలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



బనగానపల్లె ఫిబ్రవరి 16నందిపత్రిక యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 18 న శివదీక్ష మాలవిసర్జన కార్యక్రమం ఉంటుందని శివదీక్ష గురుస్వామి, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆయన సతీసమేతంగా యాగంటి క్షేత్రానికి విచ్చేసి దేవస్థానంలో సోమవారం తెల్లవారుజామున స్వామివార్ల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కఠోరనియమాలతో గత 40 రోజులుగా పాటిస్తున్న శివదీక్షను మాలవిసర్జన చేసి దీక్ష విరమిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం పాతపాడు ముఖద్వారం నుంచి పాదయాత్రగా బయలుదేరి యాగంటి దేవస్థానం చేరుకుని దేవస్థానంలో మాల విసర్జన చేపడుతామని ఆయన చెప్పారు. గత మండల కాలం దీక్ష పాటించి మాల విసర్జనచేసే శివ స్వాములకు శ్రీ ఉమామహేశ్వర నిత్య అన్నదాన సంస్థ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆయన తెలిపారు.

## ప్రమాద బాధితుడికి బీసీజెఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



బనగానపల్లె ఫిబ్రవరి 16నందిపత్రిక బనగానపల్లె పట్టణంలోని వడ్డేపేట ప్రాంతానికి చెందిన దూదేకుల మౌలాలి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయపడి చికిత్స పొందుతున్నాడు సోమవారం, రాష్ట్ర మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ తరఫున రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు

## రుద్రవరం చేరుకున్న అహోబిల లక్ష్మి నరసింహస్వామి పారువేట పల్లకి

### భక్తిశ్రద్ధలతో ఘనస్వాగతం పలికిన అధికారులు గ్రామ పెద్దలు





రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 16 (నంది పత్రిక): అహోబిల క్షేత్రం నుండి లోకకళ్యాణం కోసం బయలుదేరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట ఉత్సవం సోమవారం రుద్రవరం గ్రామానికి చేరుకుంది. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ పర్వదినాన ఎగువ అహోబిలంలో కొండ దిగిన స్వామివారు, తన వివాహ మహోత్సవానికి భక్తులను ఆహ్వానిస్తూ సుమారు 45 రోజుల పాటు చుట్టుపక్కల ఉన్న 33 గ్రామాల్లో పర్యటించడం అనవాయితీగా వస్తోంది. ఈ ఉత్సవంలో భాగంగా స్వామివారి పల్లకిని బోయిలు (పల్లకి మోసేవారు) తమ భుజాలపై మోసుకుంటూ కాలినడకన గ్రామాల వెంట తీసుకురావడం అత్యంత విశిష్టమైన మరియు భక్తిపూర్వకమైన సంప్రదాయం. సోమవారం స్వామివారి పల్లకి రుద్రవరం పొలిమేరలోకి రాగానే గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు మేళతాళాలతో ఎదురెళ్లి భక్తిశ్రద్ధలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారు గ్రామంలోని వీధివీధినా పర్యటిస్తూ అలంకరించిన తెరుపుల పై ఆసీనుడై భక్తుల నుండి విశేష పూజలు అందుకున్నారు. అహోబిల క్షేత్రానికి, రుద్రవరం గ్రామానికి విడదీయరాని అనుబంధం ఉంది; ఈ 33 గ్రామాల పారువేట ఉత్సవంలో రుద్రవరం చివరి మజిలీ కావడం విశేషం. ఇక్కడ అత్యంత వైభవంగా పూజలు అందుకున్న తర్వాతే స్వామివారు తిరిగి అహోబిలం బయలుదేరుతారు.

## సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు



కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమేశ్వరంలో మహాశివరాత్రిని పురస్వరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. ఆదివారం రాత్రి అంతా జాగారణ కార్యక్రమాన్ని భక్తితో నిర్వహించారు. అదేవిధంగా సోమవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం నుంచి సప్తనదీ జలాల్లో పుణ్యస్నానాలు ఆచరించారు. గంగమ్మకు ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అదేవిధంగా ఎగువ పుష్కర ఘాట్ వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను నూతన వస్త్రాలతో అలంకరించి, వేధమంత్రోశ్చరణల నడుమ శుభముహూర్తంలో జీలకర్ర బెల్లం తంతు కర్యాక్రమం నిర్వహించారు. అనంతరం తాళికట్టే కార్యక్రమంతో పార్వతీపరమేశ్వరుల కళ్యాణ తంతూ కార్యక్రమం పూర్తిఅయింది

## పంట కోత ప్రయోగం



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 16 (నంది పత్రిక): మండలంలోని చిలకలూరు గ్రామంలో పంట ప్రయోగం కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. సోమవారం వ్యవసాయ అధికారి సుమతిఆధ్వర్యంలో శనగ పంటలో 5ఐ5 మీటర్లు విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతు చిలకలూరు గ్రామం లో గోపాల్ రెడ్డి పొలం లో 5ఐ5 మీటర్ల వ్యాసార్థం లో పంట కోత ప్రయోగం చేయగా 3.150 కెజిలు రావడం జరిగిందని తెలిపారు .ఈ లెక్కన ఒక ఎకరాకు సరాసరి 5 నుండి 6 క్వింటల్లా దిగుబడి వస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## నంది వాహన గ్రామోత్సవం



సిరివెళ్ల ( నంది పత్రిక): సిరివెళ్ల మండల పరిధిలో కోటపాడు గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి మరియు శ్రీ భూదేవి శ్రీదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వెలసిన శివాలయంలో సోమవారం సాయంత్రం నంది వాహన గ్రామోత్సవాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన అనంతరం సాయంత్రం నంది వాహన ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించగా, భక్తులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ బోయ మారినాయుడు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ కల్లూరి శకుంతలమ్మతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పురోహితులు మరియు ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

## గురుజాల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే బివి



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 16,(నంది పత్రిక) మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నందవరం మండలంలోని గురుజాల గ్రామంలో ఉన్న శ్రీ పార్వతవర్ధన సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని గౌరవ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సందర్శించారు. దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ నిర్వాహకులు,భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని, మహా రథోత్సవ హోమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరమేశ్వరుని ఆశీస్సులు అందరికీ కలగాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్, మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలపట్టాలు కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందించిన ఏ పీ డబ్ల్యూ జే ఎఫ్ జర్నలిస్టు



ఎమ్మిగనూరు ప్రతినిధి ఫిబ్రవరి 16 న్యూస్.. అర్హులైన జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం అలాగే ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం తరుపున ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలనీ కోరుతూ ఎమ్మిగనూరు ప్రభుత్వ విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని జర్నలిస్ట్ లు కలిసి వినతి పత్రాన్ని అందించారు.. ఈ సందర్భంగా ఏపీ డబల్యూ జేయఫ్ తాలూకా అధ్యక్షులు ఎస్కె షబ్బీర్ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ జర్నలిస్ట్ అనేవాడు ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా ఉంటారని ప్రజల సమస్యలకై జర్నలిస్టులు అహర్నిశం వార్తల సేకరణ చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళతారని అలాంటి జర్నలిస్టుల వృత్తి కి ప్రభుత్వం తరుపున ఎటువంటి జీత బత్యాలు ఉండవని ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సేవల దృశ్య జర్నలిస్టులకు కూడా ప్రభుత్వం అలోచించి ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్ల స్థలం ఇస్తూ పక్కా అలాగే ఇల్లు నిర్మించుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉండే పేద జర్నలిస్ట్ లకు ప్రతి ఒక్క జర్నలిస్టు కు తన సొంత ఇంటి కళను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పూర్తి చేయాలనీ ఏపీడబల్యూజే ఏఫ్ సంఘం జర్నలిస్టులు కోరారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మెసెంజర్ గా ఉంటూ ప్రజల సేవలకు ముందుడే జర్నలిస్టుల సమస్యను సీయం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉండే జర్నలిస్ట్ కు సేవచేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని త్వరలో ఖచ్చితంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు త్వరలో కేటాయిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బివి జయనేశ్వర్ రెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గౌరవ అధ్యక్షులు దేవేంద్ర మూర్తి ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా అధ్యక్షులు ఎస్కే షబ్బీర్,కార్యదర్శులు సాక్షి నాగరాజు టివి 9 రామకృష్ణ సీనియర్ జర్నలిస్ట్ ఖాసీం రాజేష్ ఖలిల్ సోహెల్ పులి సునిల్ఇలియాస్,మురళి,మోష ఎర్రన్నా,లుక్మాన వీరేష్ తదితర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటీ నరసింహ స్వామికి లక్ష రూపాయలు విరాళం అందజేత.






బేతంచెర్ల ఫిబ్రవరి 16 ( నంది పత్రిక ). నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో వెలసిఉన్న ప్రముఖ వైష్ణవ క్షేత్రం, లక్షలాది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ మహా లక్ష్మమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి, కర్నూలు పట్టణము నకు చెందిన కీర్తి శేషులు పి. నారాయణమ్మ ( జనక పాల గోత్రం ) వర్ధంతిని పురస్కరించుకొని, ఆమె జ్ఞాపకార్థం, శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానము నందు సోమవారం నాడు, ఉపకమీషనర్ & దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులుకు లక్ష రూపాయలును విరాళంంగా ఇవ్వడమైనదని ఉపకమీషనర్ & దేవస్థానం ఈఓ. రామాంజనేయులు తెలిపారు.

## తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా.. తేదీల వారీగా పూర్తి షెడ్యూల్ ఇదే!

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ప్రకటన చేసింది. 2026 మే నెలకు సంబంధించిన వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసేందుకు తేదీల వారీగా షెడ్యూల్‌ను ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది. **తేదీల వారీగా కోటా విడుదల వివరాలు:** ఫిబ్రవరి 18: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. భక్తులు ఫిబ్రవరి 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 21: కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

## పుష్ప పల్లకిలో విహరించిన మహానందీశ్వరుని దంపతులు

మహానంది ఫిబ్రవరి 16 (నంది పత్రిక):– నూతన దంపతులైన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వరుని దంపతులు సోమవారం సాయంత్రం పుష్ప పల్లకిలో విహరించారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దంపతులను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేకంగా తయారు చేయించిన పుష్పపల్లకీలో కొలువుచేశారు. అనంతరం మంగళ వాయిద్యాలు,మేళ తాళాల నడుమ ఆలయ పురవీధుల గుండా ఉత్సవం నిర్వహించారు.



# ‘చే’ జిక్కిన కేసముద్రం మున్సిపాలిటీ.

## చైర్ పర్సన్ గా బానోత్ సునీత వెంకన్న ఎన్నిక.

## వైస్ చైర్మన్ గా డా.అల్లం రమ



**కేసముద్రం, ఫిబ్రవరి 16(నంది పత్రిక):** ఎట్టకేలకు కేసముద్రం మున్సిపాలిటీ హస్తగతమైంది. ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో సమాన స్థానాలు కైవసం చేసుకున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ 8 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఫలితాలు వెలువడిన నాటి నుండి క్యాంప్ రాజకీయాలు నిర్వహించిన అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు సోమవారం నేరుగా కేసముద్రం మున్సిపాలిటీకి చేరుకున్నారు. ముందుగా కాంగ్రెస్ అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోగా బిఆర్ఎస్ అభ్యర్థులు కొంత సమయం తీసుకుని మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. చైర్ పర్సన్ అభ్యర్థిగా రెండవ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన బానోత్ సునీత ఎంపికవగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఓటుతో చైర్ పర్సన్ గా బానోత్ సునీత వెంకన్న ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన డా.అల్లం రమ ఎన్నికయ్యారు. కేసముద్రం మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం కావడంతో కాంగ్రెస్ సంబరాలు మిన్నంటాయి.

# చిరుధాన్యాలుతో రుచికరమైన వంటలు పుస్తకాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు ...

**ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 16 నంది పత్రిక:** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా వ్యవసాయశాఖ రూపొందించిన చిరుధాన్యాలుతో రుచికరమైన వంటలు పుస్తకాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయశాఖ రూపొందించిన చిరుధాన్యాలతో రుచికరమైన వంటలు పుస్తకాలను ప్రజలలోకి తీసుకుని వెళ్ళి, ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా రైతుకుటుంబాల్లోకి తీసుకువెళ్ళి చిరుధాన్యాలు వినియోగం మరియు సాగుపట్ల ఆసక్తి కలిగించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహార పదార్థాలని, సమతుల్య పోషకాహారంలో వాటి ప్రాధాన్యత విశేషమని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పులు వల్ల అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో చిరుధాన్యాలు వినియోగం ద్వారా ప్రజలు ఆరోగ్య వంతమైన జీవన విధానాన్ని అలవరుచుకోవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయంగా ఉపయోగించే జొన్నలు, సజ్జలు, రాగులు, తదితర వంటి చిరుధాన్యాలను మళ్ళీ ఆహారంలో భాగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ పుస్తకంలో చిరుధాన్యాలతో తయారు చేసే వివిధ రకాలు రుచికరమైన వంటకాలు వివరాలు, తయారీ విధానాలు, పోషక విలువలు సులభంగా అర్థమయ్యేలా అందించబడినట్లు తెలిపారు. గృహిణులు, యువత, స్వయం సహాయక సంఘాలు సభ్యులు ఈ పుస్తకాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసుకుని, కుటుంబ సభ్యులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఏపి యంఐపి పిడి డా. యస్. రామ్మోహన్, టెక్నికల్ ఏవో కె.కాళిమాత, తదితరులు పాల్గొన్నారు




# రచ్చమర్రి గ్రామంలో ఘనంగా జరిగిన శివరాత్రి వేడుకలు..



**మంత్రాలయం, ఫిబ్రవరి 16,** మండలం రచ్చమర్రి గ్రామంలో మహాశివరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీ తిమ్మావదూత స్వామిలువారి 53వ రథోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, ఆచారి మల్లయ్య. కె. నరసింహులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ పూజారి స్వామివారికి జలాభిషేకం, నిర్వహించి మంగళహారతులు చేశారు. ఆనవాయితీగా గ్రామంలోని ఆచారి వీరేష్ ఇంటి దగ్గర నుంచి పూర్ణకుంభంతో మఠానికి చేరుకుని నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని రథంపై ఆసీనులుగా చేసి అశేష జనవాహిని మధ్య మేళతాళాలల మధ్య గ్రామ పూర వీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు పాయల శివ, హుస్సేని.కడతట్ల తిమ్మప్ప. ఇ రాము. నారాయణ పాయల వీరేష్. తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ రామంజులు ఆధ్వర్యంలో మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కేసముద్రం మున్సిపాలిటీ హస్తగతం....

# తోడైన బలరాముడు.... నెగ్గిన "వేం".





**కేసముద్రం, ఫిబ్రవరి 16(నంది పత్రిక):** మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ బలంతో కేసముద్రం మున్సిపాలిటీని కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ కు సమానంగా 8 స్థానాలు రావడంతో హంగ్ ఏర్పడింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేసముద్రం మండల ప్రత్యేకాధికారి మధుసూదనరాజు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించారు.

కాంగ్రెస్ తరుపున 2వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన బానోత్ సునీత చైర్ పర్సన్ అభ్యర్థిగా ఎంపికై పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఓటుతో ఏకగ్రీవంగా కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. అనంతరం వైస్ చైర్మన్ గా కేసముద్రం మాజీ సర్పంచ్ డా.అల్లం రమ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లకు ఎంపీ బలరాం నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఆర్ టి ఏ సభ్యులు రావుల మురళి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన వైసీపీ నాయకులు




**బేతంచెర్ల ఫిబ్రవరి 16( నందిపత్రిక).** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్. బుక్కాపురం, ఆర్. కొత్తపల్లి గ్రామాలకు చెందిన అక్కా చెల్లెలు చల్లా ఈరమ్మ(64) నాగలక్ష్మమ్మ (67) ఆర్ కొత్తపల్లె అడ్డరోడ్డు దగ్గర ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, కొత్తపల్లె & బుక్కాపురం ఎంపీటీసీ మునేశ్వర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిన్న ఎద్దులన్న, వైసిపి నాయకులు ఎర్రగుంట్ల రాజు, బలరాముడు, సురేంద్ర నాయుడు, బుక్కాపురం నాయుడు .ఈరమ్మ, నాగలక్ష్మమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వైఎస్ఆర్సిపి మృతి చెందిన కుటుంబాలను ఆధుకుంటుందని తెలిపారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.







## అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలి.

## నేడు పి జి ఆర్ ఎస్ లో 240 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్ లో 67 దరఖాస్తులు స్వీకరణ.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులకు నేరుగా తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. కొన్ని ప్రధాన సమస్యలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నేరుగా ఆర్డీవోలు, తహసిల్దార్లతో వెబ్ఎక్స్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నేడు భూ సంబంధిత సమస్యలు, కొత్తగా వికలాంగ, వితంతు పెన్షన్లు, గృహ నిర్మాణం, ఇల్లు మంజూరు, సీనియర్ సిటిజన్స్ సమస్యలు, ఆరోగ్య అంశాలకు సంబంధించిన వివిధ సమస్యలపై ప్రజల నుండి పలు ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

**ఈ రోజు అందిన అర్జీలలో కొన్ని పిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి.** పెనుమంట్ర మండలం మల్లిపూడి గ్రామానికి చెందిన పడాల గోపాలరెడ్డి అర్జీ సమర్పిస్తూ, తనకు దస్తావేజు ప్రకారం 44 సెంట్లు పట్టాదార్ పాస్ పుస్తకంలో నమోదయిందని కానీ ఆన్లైన్లో 37 సెంట్లు మాత్రమే చూపిస్తున్నదని సరిచేసి తగ్గిన ఏడు సెంట్లు ఇప్పించాలని దరఖాస్తులో పేర్కొన్నారు.వీరవాసరం మండలం తోకలపూడి గ్రామానికి చెందిన కొడమంచిలి సువార్త దివ్యాంగురాలు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కొరకు సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని కోరారు. భీమవరం మున్సిపాలిటీ, గునుపూడికి చెందిన కమ్మిలి జ్యోతి, అత్తిలి మండలం కంచుమర్రు గ్రామానికి చెందిన సుబ్బు వెంకటరమణ, వితంతు పెన్షన్ మంజూరు కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. అత్తిలి గ్రామానికి చెందిన మల్ల సూర్య ప్రకాశరావు అర్జీని సమర్పిస్తూ, తన కుమారులు తనను ఇంటి నుండి బయటకు గెంటివేశారని, విచారించి తనకు తగు న్యాయం చేయాలని కోరారు కాళ్ళ మండలం, సీసలి గ్రామానికి చెందిన నాగమణి అర్జీ సమర్పిస్తూ, తన భర్త అనారోగ్య కారణంగా మరణించారని,తాను మూడు నెలలు పింఛను తీసుకోలేదని ఆ కారణంగా తనకు పింఛను నిలిపివేశారని, దయచేసి తనకు వితంతు పించను పునరుద్ధరించాలని కోరారు భీమవరం మండలం, తాడేరు గ్రామానికి చెందిన గంట రాజేష్ వారి అమ్మగారికి అనారోగ్య కారణాల దృష్ట్యా రెండు కాళ్లు తొలగించారని, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, వారి అమ్మగారికి ఒక వీల్ చైర్, వికలాంగత్వ శాతాన్ని పెంచి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. పాలకోడేరు మండలం, గరగపర్రు గ్రామానికి చెందిన బేతా నాగమణి అర్జీ సమర్థిస్తూ, తనకు గరగపర్రులో 50 సెంట్లు భూమి ఉందని, ఆన్లైన్ లో 43 సెంట్లు మాత్రమే చూపిస్తున్నదని, 7 సెంట్లు భూమి తగ్గిందని, రీ సర్వే చేయించి ఆన్లైన్ లో 50 సెంట్లు గా నమోదు చేయించి హద్దులు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయో వృద్ధుల సంక్షేమ అప్పీలేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో బిల్ గేట్స్ బృందంతో నిర్వహించిన సమావేశాన్ని వర్చువల్ గా తిలకించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 నంది పత్రిక** గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ బృందం అమరావతి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తిలకించారు.

# అన్నమయ్య జిల్లాలో అగ్నిప్రమాదం.. ఒక్కసారిగా మంటలు వ్యాపించి..

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె ప్రాంతంలో గల నీరుగట్టువారిపల్లెలో అమృత ట్రేడర్స్ పవర్ లూమ్స్ స్పేర్ పార్ట్స్ దుకాణంలో సోమవారం ఆగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో దుకాణంలోని స్పేర్ పార్ట్స్, యంత్ర సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.10 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసి, పరిస్థితిని నియంత్రించారు. అయితే, అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది దుకాణంలో సాంకేతిక పరికరాలు, విద్యుత్ సరఫరా తదితరాలను పరిశీలించారు. దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# పిజిఆర్ఎస్ లో స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణీత సమయంలో పరిష్కరించాలి.





## ధరఖాస్తులు పరిష్కారంలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు చీఫ్ హీరో, ఫిబ్రవరి 16 నంది పత్రిక:** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాఫ్, జిల్లా సర్వే సహాయ సంచాలకులు అన్సారీ లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతి సోమవారం పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లో అందిన అర్జీలు శాఖలు వారీగా అధికార్లు సత్వరమే పరిష్కారం చేసి, అర్జీ దారులకు బాసటగా నిలవాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి, స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపుగానే నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులు సమస్యలు పరిష్కారం చెయ్యుటలో కాలయాపనలు చేయవద్దని, సంతృప్తిచెందేలా సమస్యలు పరిష్కారం ఉండాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని, అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలని అన్నారు. భూ సంబంధిత అర్జీలను రెవిన్యూ క్లినిక్ లలో అందజేసి పరిష్కరించు కోవాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని.** ఏలూరు ఆశ్రం కాలేజీ దగ్గర కొత్తకోట శ్రీనివాస చంద్రశేఖర్ మా అబ్బాయి ఒక పబ్లిక్ స్కూల్ లో పదవ తరగతి చదువుకున్నాడు. నాకు అనారోగ్య కారణంగా ఫీజులు చెల్లించలేక పోయాను అందుచేత పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాల్ టికెట్ ఇవ్వడం లేదు, అబ్బాయి భవిషత్తును దృష్టిలో పెట్టుకుని హాల్ టికెట్ ఇప్పించాలని కోరారు, ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం చెందిన నాయుడు సీతారాములు రీసర్వేలో నా భూమి సరిగ్గా నమోదుకాలేదు, మరల రీ సర్వే చెయ్యాలని కోరారు, నూజివీడు మండలం మీర్జాపురం గ్రామ నివాసి పుట్టి బలేస్వామి గ్రామ పంచాయతీ రహదారిని ఆక్రమించుకుని, తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తున్నారు విచారణ చేసి సమస్యను పరిష్కారం చెయ్యాలని కోరారు, భీమడోలు మండలం గుండుగోలను గ్రామనివాసి మేజరు గ్రామ పంచాయతీ పెత్తందారీ వీధికి మా స్వంత డబ్బులు వేసుకుని తాత్కాలికంగా రహదారికి గ్రావెల్ వేయించుకున్నామని, శాశ్వత రహదారిని నిర్మించాలని కోరారు, పెదవేగి మండలం కూచింపూడి చెందిన గొల్లపల్లి నాగేశ్వర రావు నా ఆధారు కార్డులో ఇతర విద్యుత్తు సర్వీసులు లింకు అయినందున మా కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏటువంటి సంక్షేమ పథకాలు మంజూరు కావడం లేదని పరిష్కారం చూపాలని కోరారు. రెవిన్యూ క్లినిక్ లు మండలాలు వారీగా ప్రత్యేక కౌంటర్లు ద్వారా స్వీకరించారు. భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, రీసర్వేలో విస్తీర్ణం తేడాలు, తదితర ఇతర రెవెన్యూ సమస్యలు ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి. నాంచారయ్య, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎస్సీ/ ఎస్టీ గృహాలకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన వెలుగులు





## ఎస్సీ, ఎస్టీ గృహాలకు నూరు శాతం సబ్సిడీతో సోలార్ ప్యానల్స్ అమరిక ఒక్కొక్క కుటుంబానికి నూరు శాతం ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపు రూ.1.20 లక్షలు కాగా కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూ.60 వేలు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పథకం అమలుకు ఏప్రిల్ 13, 2026 ఉంది ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు నూరు శాతం రాయితో పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్స్ అమరిక పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తాడేపల్లిగూడెం (నీలాద్రిపురం): చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16, నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాల గృహాలలో విద్యుత్ వెలుగులు నింపేందుకు పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద ఉచితంగా సోలార్ ప్యానల్స్ అమరికకు సంకల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఎస్సీ ఎస్సీ వర్గాల గృహాలకు పీఎం సూర్య ఘర్ పథకం కింద నూరు శాతం సబ్సిడీతో అమలు చేస్తున్న సోలార్ ప్యానల్స్ అమరిక కార్యక్రమాన్ని సోమవారం జిల్లాలో మొట్టమొదటిగా తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, దీనిలో భాగంగా పీఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా మరొక సంక్షేమాన్ని నూరు శాతం సబ్సిడీతో అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మొట్టమొదటిగా నేడు నీలాద్రిపురంలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మన ముఖ్యమంత్రికి టెక్నాలజీ అంటే చాలా ఇష్టము అని, టెక్నాలజీ గ్రామాలకు కూడా అందించే లక్ష్యంతో ఈ విధంగా సోలార్ ప్యానల్స్ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అందరికీ చేరవేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా జిల్లాలో ఉన్న కుటుంబాలకి సబ్సిడీపై సోలార్ ఎనర్జీని పియం సూర్య ఘర్ ద్వారా ప్రతి ఇంటికి సబ్సిడీతో ప్యానల్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా అన్నారు. వారు వినియోగించుకున్న విద్యుత్ పోను గ్రిడ్జ కు అందించిన దానికి మిగిలిన మొత్తాన్ని వారి ఖాతాలో జమ చేయడం కూడా జరుగుతుందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో మన జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 5 వేల గృహాలకు మాత్రమే కనెక్షన్లను ఇవ్వడం జరిగింది అన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు నూరు శాతం సబ్సిడీపై ఈ ప్రాజెక్ట్ అమలులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో తొలి విడతలో సుమారు 22,855 ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రూ.260.18 కోట్ల రూపాయలు విలువ కలిగిన 2 కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ అమర్చడం జరుగుతుందని తెలిపారు. 60 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ద్వారా సబ్సిడీ అందిస్తున్నదని, మిగిలిన మొత్తం ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వడం జరుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 8,403 మంది ఎస్సీ, ఎస్టీ కుటుంబాల లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వీరిలో తొలి విడతగా 3,273 కుటుంబాలకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన 6,546 కుటుంబాలకు దశలవారీగా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎంత పని చేసినా అధికారులు దాన్ని అమలుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని, నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ సహకారం ఎంతో విలువైనదని కొనియాడారు. పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు రూ.1.80 లక్షల విలువైన సోలార్ ప్యానల్స్ ను నూరు శాతం సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు కరెంట్ ను కొనుక్కోకుండా సోలార్ ప్యానల్స్ ఉచితంగా అందించడంతో ఉచిత విద్యుత్తును పొందగలుగుతారు అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎస్సీ, ఎస్టీ సోదరులు పట్ల ఉన్నటువంటి అభిమానాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సోదరులకు ఉన్నటువంటి విదేశీ అంబేద్కర్ విద్యను, ఎస్సీ,ఎస్టీ సబ్సిడీ లోన్స్ అందించకపోయిన నేడు కూటమి ప్రభుత్వం అందించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ, మిమ్మల్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఆలోచనతో ఒక్కొక్క లబ్ధిదారులకు రూ.1.20 ఖర్చుచేసి ఈ పథకాన్ని అమలు చేయడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. అలాగే బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, ఆర్డిఓ ఖతిబ్ కౌసర్ భానో, టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకాశం స్వామి, తహసిల్దార్ రాజరాజేశ్వరి, సర్పంచ్ లక్ష్మణరావు, జడ్పిటిసి ఆంజనేయులు, ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శేషు లత, కూటమి నాయకులు ఈతకోట తాతాజీ, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసల కొండ, సాలూరు వెంకటేశ్వరరావు, కే రామారావు, తదితర స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, పాల్గొన్నారు..





## మార్చి 3న తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత... కారణం ఇదే!

చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. ఈ మేరకు ఆలయ అధికారులు కీలక ప్రకటన విడుదల చేశారు. ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం, గ్రహణానికి ఆరు గంటల ముందుగా ఆలయ ద్వారాలను మూసివేయడం సంప్రదాయం. మార్చి 3న మధ్యాహ్నం 3:20 గంటల నుంచి సాయంత్రం 6:47 గంటల వరకు చంద్రగ్రహణం ఉండటంతో, అదే రోజు ఉదయం 9 గంటలకే ఆలయ తలుపులు మూసివేస్తారు. గ్రహణం ముగిసిన తర్వాత, సాయంత్రం 7:30 గంటలకు ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. దీంతో సుమారు 10.30 గంటల పాటు శ్రీవారి దర్శనాలు నిలిచిపోనున్నాయి.

# రష్యా నిర్ణయంపైనే బంగారం ధరలు

## డాలర్‌తో వాణిజ్యం కొనసాగితే తగ్గనున్న పసిడి అంతర్జాతీయ నిపుణుల వెల్లడి

అంతర్జాతీయ పరిస్థితులు బంగారాన్ని కంట్రోల్ చేస్తున్నాయి. రష్యా రూబుల్‌తో వ్యాపారం కారణంగా పరిస్థతి దిగజారిందని అంటున్నరు. తిరిగి రష్యా డాలర్‌తో వ్యఆరాన్ని పునరుద్దరిస్తేనే బంగారం రేట్లు దిగి వస్తాయని అంటున్నారు. బంగారం అంటే ఇష్టపడేవారికి పండగలాంటి అంచనాను నిపుణులు వెలువరించారు. ఇప్పుడు 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.లక్షన్నర పైగా ఉండగా, ఇది రూ.లక్ష లోపునకు రావచ్చని.. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 5,000 డాలర్ల వద్ద కదలాడుతుండగా, 3,000 డాలర్లకు దిగిరావచ్చని అంచనా వేస్తున్నారు. రష్యా కనుక అమెరికా డాలర్లలో వాణిజ్యాన్ని పునఃప్రారంభించినప్పుడే, ఇది జరుగుతుందని పేర్కొంటున్నారు. అంతర్జాతీయ విపణికి అనుగుణంగా దేశంలో గతేడాది బంగారం, వెండి ధరలు శరవేగంగా దూసుకెళ్లాయి. ఏడాది వ్యవధిలోనే బంగారం ధర 70 శాతానికి పైగా పెరిగి, గత నెలలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1.80 లక్షలకు మించి గరిష్ఠస్థాయిని తాకినా, ప్రస్తుతం రూ.1.59 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయంగానూ ఔన్సు బంగారం ధర 5600 డాలర్లపైకి వెళ్లినా, మళ్లీ ఇప్పుడు 5000 డాలర్ల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించాక, అంతర్జాతీయ అనిశ్చితులు పెరగడంతో, సురక్షితమని భావిస్తూ బంగారంపైకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండటమే ధరల వృద్ధికి కారణం. ఆ రెండు దేశాల మధ్య శాంతి చేకూర్చాలని, వచ్చే జూన్ కల్లా యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నారు. ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ఆయన సంప్రదింపులు జరిపారు. రష్యా చమురు కొనకుండా, భారత్ సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించడంతో, రష్యా కూడా దారికి వస్తున్న సూచనలున్నాయి. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు, అమెరికా డాలర్లలో వాణిజ్యం నిర్వహించేందుకు రష్యా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తా ఏజెన్సీ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీలు తేవాలన్న బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల సన్నాహాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బే. రష్యా కనుక అంతర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లను డాలర్లలో నిర్వహిస్తే, అమెరికా కరెన్సీకి ఊపొస్తుంది. పసిడిపై పెట్టుబడులు మళ్లీ డాలర్‌కు చేరతాయి. అప్పుడు కేంద్రబ్యాంకులూ బంగారం కొనడం ఆపేస్తాయి. అంతర్జాతీయ పసిడి నిల్వల్లో 20? బ్రిక్స్ దేశాల వద్దే ఉన్నాయని అంచనా. బ్రిక్స్ దేశాలతో అనుబంధం ఉన్న దేశాల నుంచే, అంతర్జాతీయ పసిడి ఉత్పత్తిలో 50? వాటా ఉంది. ఇప్పుడీ దేశాలన్నీ బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నా, అతి తక్కువగా మాత్రమే విక్రయిస్తున్నాయి. ధరలు పెరిగేందుకు ఇదీ కారణమైంది. ఇప్పుడు మళ్లీ డాలర్‌కు మద్దతు పెరిగితే, అమెరికా బాండ్లకు గిరాకీ వస్తుంది. అందువల్ల బంగారంపై పెట్టుబడులు ఉపసంహరించడం ప్రారంభిస్తే ఔన్సు ధర 2027 ఆఖరుకు 3,000 డాలర్లకు దిగిరావ్చని సెబీ నమోదిత మార్కెట్ నిపుణులు అనుజ్ గుప్తా, అమిత్ గోయల్ వంటివారు పేర్కొంటున్నారు. ఇదే జరిగితే దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.90,000-1,00,000 వద్ద స్థిరపడొచ్చని అంచనా వేస్తున్నారు.

## రాజస్థాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం ఏడుగురు వ్యక్తుల సజీవ దహనం

రాజస్థాన్‌లో భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అనంతరం భారీ పేలుళ్లు సంభవించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని కర్మాగారాల్లో పని చేస్తున్నవారిని ఖాళీ చేయించామన్నారు. ఈ ప్రమాదంలో సజీవదహనమైన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసినట్లు అధికారులు పేర్కొన్నారు. మరికొందరు కార్మికులు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. ప్రమాదంలో రూ.లక్షలు విలువ చేసే వస్తువులు, యంత్రాలు బూడిదయ్యాయన్నారు. ఫ్యాక్టరీలో నిల్వ చేసిన గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అనుమానం వ్యక్తంచేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అగ్ని ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ప్రధాని నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

## వరాహనది ఉత్తరవాహిని తీరంలో భక్తుల సందడి ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు



మహాశివరాత్రిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా బలిఘట్టంలో పవిత్ర ఉత్తర వాహిని తీరానికి సోమవారం భక్తులు పోటెత్తారు. ఆదివారం రాత్రి జాగరణ చేసిన భక్తులంతా సోమవారం పుణ్యస్నానాలు ఆచరించేందుకు వరాహనది ఉత్తర వాహిని తీరానికి భారీగా విచ్చేశారు. అనంతరం వారంతా బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పుణ్యస్నానాలకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి స్వయంగా పాల్గొని భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు.

## అహోబిలంలో నేడు కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం

ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమంజనం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 17వ తేదీన మంగళవారం నాడు దర్శనాలు నిలిపివేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు దర్శనాలు ఉండవని భక్తులు గమనించాలని కోరారు. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆలయ గర్భగుడిలో సుగంధ ద్రవ్యాలతో శుద్ధి కార్యక్రమం ఉంటుందని సీఏవో పేర్కొన్నారు.

## విశాఖ బీచ్‌లో విషాదం

: విశాఖ సాగర తీరంలో ఆదివారం విషాదం నెలకొంది. బీచ్‌లో సరదాగా స్నానానికి దిగిన యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మదిలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం రుషికొండ బీచ్‌కు వెళ్లారు. రేడిసన్ బ్లూ రిసార్ట్ వెనుక ఉన్న సముద్రతీరంలో ఐదుగురు స్నానానికి దిగారు.

# పక్కా నీటి ప్రణాళికలే మేలు !

పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేడు నిర్మణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది. తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉందని చెప్పుకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించా లంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్‌ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్‌కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన అసవరం ఉంది. ఒకప్పుడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పుడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలి చ్చే పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ఞాష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు-ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి?' అని చెప్పడం బాగానే వుంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్లు మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు.

ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాత లను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్‌కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గు చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది.

ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీయ జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్దంగా సాగాల్సిన విషయం.

ఇందకు ప్రణాళికలు రచించి ముందుకు సాగితే మంచిది. అది వ్యవసాయపరంగా విప్లవాత్మకంగా మారుతుందనడంలో సందేహం లేదు.

# కరీంనగర్‌పై బిజెపి జెండా

## మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక

## డిప్యూటి మేయర్‌గాసునీల్ రావు ఎంపిక

## బిజెపికి లాభించిన బిఆర్ఎస్ తటస్థ వైఖరి

తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించుకుంది. మేయర్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో భాజపా అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచి నప్పటికీ మ్యాజిక్ సంఖ్యను చేరుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా.. అనే విషయంలో సందిగ్ధత కొనసాగింది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించారు. మేయర్ పదవి కోసం ఇరువర్గాలు భాజపా, కాంగ్రెస్ మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని భాజపా దక్కించుకోవడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థికి 21 మంది కార్పొరేటర్లు మద్దతు పలికారు. బీఆర్ఎస్ తటస్థంగా వ్యవహరించింది. బీఆర్ఎస్ ఎటువైపు మొగ్గు చూపకుండా తటస్థంగా ఉండటంతో, బీజేపీ అభ్యర్థి 34 ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంది. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా.. బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్ఎస్ 9 స్థానాలు, స్వతంత్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.

# కాంగ్రెస్ తీరు దుర్మార్గం మండిపడ్డ కేంద్రమంత్రి బండి

కరీంనగర్ పట్టణ మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించిన తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకుందని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని పేర్కొన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. బలం లేని చోట కూడా కాంగ్రెస్ కుట్రలకు తెరలేపిందన్నారు. ప్రలోభాలతో కార్పోరేటర్లను వశపరచుకునే ప్రయత్నం చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నీతిమాలిన పనులను ఆయన తప్పుపట్టారు. కాగా, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ దక్కించుకుంది. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఆ పార్టీ నేత కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కూడా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు అనే వ్యక్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మేయర్ పదవిని సాధించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు.

# తొర్రూరులో ఇరు వర్గాల బాహాబాహీ

**పరస్పర నినాదాలతో స్వల్ప ఉద్రిక్తత**

**బిఆర్ఎస్ ఆధిక్యాన్ని దెబ్బతీసిన ఎక్స్ అఫీషియో**

**ఎర్రబెల్లిని అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు**

**రగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన ఎస్పీ**

మహబూబాబాద్,ఫిబ్రవరి16 తెలంగాణలో మేయర్లు, డిప్యూటీ మేయర్‌లు, మున్సిపల్ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌ల ఎన్నిక ప్రక్రియ కొనసాగుతున్న వేళ పలుచోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. స్పష్టమైన మెజారిటీ ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నిక సజావుగా సాగుతోంది. కానీ హంగ్ వచ్చిన పలు మున్సిపాలిటీల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆయా మున్సిపాలిటీల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తులకుపైఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలో పలు మున్సిపాలిటీల్లో ఘర్షణలు, ఆందోళనలు జరిగాయి. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. అక్కడ బీఆర్ఎస్‌కు మెజారిటీ వచ్చినా ఎక్స్అఫిషియో మెంబర్ల ఓట్లతో బలాలు సమానం అయ్యాయి. దాంతో ఇక్కడ డ్రా తీసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు భారీ మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పోటాపోటీగా నినాదాలు చేశారు. ఫలితంగా పరిస్థితి ఉద్రిక్తమై రెండు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యాలయానికి చేరుకోగా.. ఎర్రబెల్లి పీఏపై కొంతమంది కాంగ్రెస్ కార్తకర్తలు దాడికి పాల్పడ్డారు. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డులు ఉండగా.. బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 చోట్ల గెలుపొందాయి. ఇక్కడ ఎక్స్అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎక్స్అఫీషియో సభ్యులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలిద్దరూ కాంగ్రెస్ మద్దతుదారులు కావడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలాబలాలు సమానంగా మారాయి. దాంతో డ్రా ద్వారా ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. ఇదిలావుంటే వరంగల్‌లో ఎక్స్అఫీషియో సభ్యురాలిగా కావ్య పేరు ఉందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనిపై చట్టపరంగా ముందుకెళ్తామని ఆ పార్టీ చెబుతోంది. ఇదిలావుంటే బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తొర్రూరులో ఓటు హక్కు వినియోగించుకునేందకు రాగా.. అధికారులు అడ్డుకున్నారు. రాజ్యసభ సభ్యులు తమకు ఓటు ఉన్న ప్రాంతంలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఆయనను ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఓటు వేసేందుకు అనుమతించ లేదు. దాంతో ఆయన ఈ అంశంపై కోర్టుకు వెళ్తానని చెప్పారు. దీంతో మున్సిపల్ చైర్మెన్ ఎన్నికల వేళ తొర్రూరులో హైటెన్షన్ నెలకొంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు పార్టీల శ్రేణుల వ్యతిరేక నినాదాలతో మున్సిపల్ ఆఫీసు ప్రాంగణం హోరెత్తుతోంది. భారీ జనసమీకరణకు ప్లాన్ చేసింది బీఆర్ఎస్. ఈ క్రమంలో మున్సిపల్ ఆఫీసు దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ఇరు వర్గాలు వ్యతిరేక నినాదాలు చేస్తూ పోలీసులను సైతం తోసుకుంటూ మున్సిపల్ ఆఫీసు లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడంతో పరిస్థితి అదుపు తప్పనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్ అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. ఎవ్వరు కూడా అక్కడ ఉండకుండా వెనక్కి పంపించారు. అక్కడే ఉంటే లాఠీ చేయాల్సి వస్తుందని కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలను హెచ్చరించారు. అలాగే అక్కడికి వచ్చిన యశశ్విని రెడ్డి అత్త ఝాన్సీరెడ్డిని కూడా ఎస్పీ వెన్నక్కి పంపించారు. ఆమె కారు దిగకుండానే వెనక్కి వెళ్లిపోయారు. ఎర్రబెల్లి దయాకర్ రావు మాత్రం మున్సిపల్ ఆఫీసుకు అనుమతించారు.

# జగిత్యాలలో కుదిరిన సయోధ్య

## మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా సమిండ్ల వాణిని ఎంపిక

## వైస్ చైర్మన్ పదవికి పర్వీన్‌కు అవకాశం

తాజా.. మాజీ ఎమ్మెల్యేల మధ్య అధిపత్య పోరు నెలకొన్న వేళ.. జగిత్యాల మున్సిపాలిటీ పీఠంపై సస్పెన్స్ వీడింది. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ వర్గానికే పార్టీ అధిష్ఠానం కేటాయించింది. ఇరువర్గాలతో సిఎం రేవంత్ మాట్లాడి సయోధ్య కుదిర్చినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్యే వర్గానికి ఛైర్‌పర్సన్ పీఠం దక్కింది. దాంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఆయన వర్గానికి చెందిన సమిండ్ల వాణిని ఎంపిక చేశారు. అలాగే వైస్ చైర్మన్ పదవి మాజీమంత్రి జీవన్ రెడ్డి వర్గానికి కేటాయించింది. దీంతో వైస్ చైర్మన్ పదవికి పర్వీన్‌ను ఎన్నుకున్నారు. మరోవైపు జెడ్పీ, మార్కెట్ కమిటీ పదవులను జీవన్‌రెడ్డి వర్గానికి కేటాయిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే, ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తాము సైతం కష్ట పడ్డామంటూ జీవన్‌రెడ్డితోపాటు ఆయన వర్గం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు జీవన్ రెడ్డి వర్గానికి వైస్ చైర్మన్ పదవిని కేటాయించారు. దీంతో ఇరువర్గాలు ప్రస్తుతానికి శాంతించినట్లు ఒక చర్చ సాగుతోంది.

# కామారెడ్డి ఛైర్‌పర్సన్‌గా ఇప్ప ఉమారాణి

కామారెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచిన ఇప్ప ఉమారాణిని చైర్ పర్సన్ పీఠం వరించింది. ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఇప్ప ఉమారాణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేది లేదంటూ కామారెడ్డిలోని బీఆర్ఎస్ పార్టీ నేతలు తేల్చి చెప్పారు. దాంతో తాజాగా పార్టీలో చేరిన ఇప్ప ఉమారాణి పేరును కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. మరోవైపు వైస్ చైర్మన్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ నేతలు కోరారు. కాసర్ల గోదావరి వైస్ చైర్మన్ పదవి దక్కించుకున్నారు.

# నిజామాబాద్ మేయర్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్

## ఎంఐఎం మద్దతుకు తోడు ఎక్స్ అఫీషియోల బలం

## మేయర్‌గా ఎన్నికైన ఉమారాణి

నిజామాబాద్ నగర మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై ఏర్పడిన ఉత్కంఠ ఎట్టకేలకు సోమవారం వీడింది. నిజామాబాద్ మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఆ నగర మేయర్‌గా ఉమారాణిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. నిజామాబాద్ నగరంలో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో నగర ఓటరు బీజేపీకి 28, కాంగ్రెస్‌కు 17, ఎంఐఎంకు 14, బీఆర్ఎస్ పార్టీకు 1 కట్టబెట్టాడు. అయితే మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ.. మేయర్ పీఠం కోసం అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేపట్టింది. దాంతో ఎంఐఎంను తన దారికి తెచ్చుకొంది. దాంతో ఈ రెండు పార్టీలు కలిస్తే.. 31 సీట్లు వచ్చినట్లు అయింది. అలాగే ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లు కూడా కలిసి.. మరో రెండు ఓట్లు ఆ పార్టీకి వచ్చి చేరాయి. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఒక్క అభ్యర్థి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయాడు. దాంతో ఈ పీఠం సులువుగా కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. అదీకాక పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సొంత జిల్లా కావడంతో.. నిజామాబాద్ నగర మేయర్ పీఠాన్ని ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దాంతో ఆ పీఠం కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. బిజెపి మెజార్టీ సీట్లు సాధించిన ఫలితం దక్కలేదు. నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడంతో స్థానిక ఎంపీ, బీజేపీ సీనియర్ నేత ధర్మపురి అర్వింద్ సోమవారం స్పందించారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. బీజేపీని ఓడించేందుకు బీఅర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు.

# అసలు ఊహించామా ఇంతమంది పాఠకులను!

2022 వరకూ తెలుగు సాహిత్య స్థితిగతులు బయట ప్రపంచం దృష్టిలో పెద్ద చడీచప్పుడు లేకుండా ఉండేవి. ఉన్న కొద్దిమంది రచయితలో వారిలో వారు సాహిత్యాన్ని గురించి, రచనలను గురించి చర్చించుకుంటూ ఉండేవారు. ఒకరు రాసింది ఇంకొకరు చదవరనీ, సాహిత్యం పట్ల యువతలో ఆసక్తి సన్నగిల్లిపోతోందనీ రకరకాలుగా మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ పరిస్థితిని మార్చడానికి తోచిన పద్ధతిలో కొంతమంది సాహిత్యవేత్తలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రయత్నాలు చేస్తూండేవి. నవలల పోటీలు నిర్వహించడం, ఉత్తమ కథలను ఎంపిక చేసి సంచికలు తీసుకురావడం వగైరా ప్రయత్నాలు అందులో భాగంగా ఉండేవి. కానీ, ఇవేమీ ఆ కాస్త సాహిత్యలోకాన్నీ దాటుకుని పుస్తకాలు ముట్టుకోని జనాలపై ప్రభావం చూపించేవి కాదు. ఎవరైనా పుస్తకాలు చదవడానికి ఆసక్తి చూపించినా ఇళ్ళలో పెద్దవాళ్ళ నుంచి కాలేజీ లెక్చరర్ల వరకూ ప్రతీవారూ ఇంగ్లీష్ పుస్తకాలు చదవమని ప్రోత్సహించేవారు. ఇంగ్లీష్ పుస్తకాలు చదివితే కనీసం ఇంగ్లీష్ అయినా నేర్చుకోవచ్చు అని ఉచిత సలహాలు వచ్చేవి. ఇక క్రమేపీ డిజిటల్ కంటెంట్, అందులోనూ రీల్స్, షార్ట్స్ వంటివి ప్రాచుర్యం చెందుతూ ఉండడంతో అసలంటూ పుస్తకాలకే చోటు తగ్గిపోతున్న ప్రపంచంలో తెలుగు పుస్తకాలకు కాలం చెల్లిపోయినట్టే అందరూ భావించారు. మొత్తంగా, ఒక పుస్తకం 2000 నుంచి 4000 వేల కాపీలు విడుదలైన కొద్ది సంవత్సరాల్లో అమ్మగలిగితే అప్పట్లో గొప్ప విజయం సాధించినట్టే. బహుశా, కొద్ది మినహాయింపులు తప్ప పలు భారతీయ భాషల సాహిత్యవేత్తలు, పాఠకులు ఈ పరిస్థితిని రిలేట్ చేసుకోగలరు అనుకుంటాను. అయితే, 202425 సంవత్సరాల్లో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2023 వరకూ తెలుగులో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల కేటగిరీలో కొన్ని వేల కాపీలు అమ్ముడైన పుస్తకాలూ, ఆంగ్ల బెస్ట్ సెల్లర్ల తాలూకు అనువాదాలూ, కొన్ని దశాబ్దాల క్రితం నాటి క్లాసిక్స్ వంటివి ఉండడం పరిపాటి కాగా ఈ స్థితి 2024 నాటికి మారిపోయింది. ఐర్లాండ్‌లో స్థిరపడ్డ ఎన్నారై రవి మంత్రి రాసిన ఒక కొత్త ప్రేమకథాత్మక నవల 'అమ్మడైరీలో కొన్ని పేజీలు' 2024 సంవత్సరంలోనే కొన్ని నెలల వ్యవధిలో వేగం పుంజుకుని లక్ష కాపీలు అమ్ముడై సంచలనం సృష్టించింది. ఈ నవల ఇదే వేగాన్ని 2025లోనూ కొనసాగిస్తూ లక్షా డెబ్బై అయిదువేల కాపీలు అమ్ముడైంది. పైగా పుస్తకాలు పట్టుకోరన్న అభిప్రాయం ఉన్న యువతలోకి ఈ నవల చొచ్చుకుపోవడం చాలామంది సాహిత్యపరులకు ఆశ్చర్య కరంగా తోచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ నవల చదువుతున్నట్టు వీడియోలు చేయటం, చదివి రివ్యూలు పోస్ట్ చేయడం ఒక ట్రెండ్‌గా మారింది. ఇన్ని పుస్తకాలు నిజంగా అమ్ముడు కావట్లేదని, ఇదంతా కేవలం మార్కెటింగ్ గిమ్మిక్ కావచ్చని ఈ పరిణామాన్ని చూసి సందేహపరులు అనుమానించారు. అయితే, జాతీయ స్థాయిలో అమెజాన్ ట్రెండ్స్‌లో యువల్ నోవా హరారీ, సుధామూర్తి, అరుంధతీ రాయ్ వంటివారి రచనలను, 'సైకాలజీ ఆఫ్ మనీ', 'అటామిక్ హాబిట్స్' లాంటి పుస్తకాలను దాటుకుని నెంబర్ 1 సెల్లర్‌గా నెలల పాటు నిలబడుతూ ఉండడమూ, చివరకు 2014లో అమెజాన్ ఇండియా ప్రకటించిన టాప్ 10 పుస్తకాల్లో రెండోస్థానంలో నిలవడమూ ఈ సందేహాలను పటాపంచలు చేశాయి. హైదరాబాద్ బుక్ ఫెయిర్, విజయవాడ బుక్ ఫెయిర్ వంటిచోట్ల కూడా ఈ పుస్తకాన్ని జనం కొనడమూ, రచయిత భారతదేశానికి తిరిగివచ్చినప్పుడు హైదరాబాద్‌లో జరిగిన వివిధ 'మీట్ ద ఆథర్' కార్యక్రమాలకు భారీ స్పందన రావడమూ వంటివి కూడా ఈ కొత్త పరిణామాన్ని కళ్ళకు కట్టాయి. రవి మంత్రి 2024లోనే ఆన్‌లైన్‌లో కాంటెంట్ క్రియేటర్‌గా, ఇన్‌ఫ్లుయెన్సర్‌గా విజయవంతం అవుతూ ఉండడంతో ఇదంతా కేవలం ప్రచారార్భాటం వల్ల జరిగిన ఒక వన్ ఆఫ్ పరిణామం అని తెలుగు సాహిత్యాన్ని దశాబ్దాలుగా గమనిస్తున్న చాలామంది కొట్టిపారేశారు. అయితే, యువ సాహిత్యకారులు కడలి సత్యనారాయణ రాసిన 'చిక్ లిట్', మహమ్మద్ గౌస్ రాసిన '826 కిమీ', ప్రసాద్ రామతోట రాసిన '90స్ లవ్‌స్టోరీ', శ్రీనివాస్ కాశెట్టి రాసిన 'అయోధ్య చేరిన కృష్ణ'... ఇవన్నీ కొన్ని నెలల వ్యవధిలోనే పదుల వేల కాపీలు దాటాయి. 'అమ్మడైరీలో కొన్ని పేజీలు' పుస్తకం లక్షన్నర కాపీలు అమ్ముడై సంచలనం సృష్టించడానికి ముందే వి. మల్లికార్జున్ 'ఇరానీ కేఫ్', సీతారామరాజు 'రామగ్రామ నుంచి రావణలంకకు' వంటి పుస్తకాలు కొద్ది నెలల్లోనే పలు రీప్రింట్లతో కొత్త పాఠకులను సంపాదించాయి. దీన్ని బట్టి కూడా ఇదేమీ హఠాత్తుగా రాత్రికి రాత్రి వచ్చిన పరిణామం కాదని అర్థమవుతుంది. మరోవైపు, వివిధ పబ్లికేషన్లు, ఆడియో బుక్స్ యాప్‌లు వంటివి కూడా అభివృద్ధి చెందుతున్నాయి (అజు పబ్లికేషన్స్, అన్వీక్షికి పబ్లిషర్స్, ఛాయ బుక్స్, ఎలమి పబ్లికేషన్స్ వంటి పబ్లిషింగ్ సంస్థలు, దాసుభాషితం వంటి ఆడియో బుక్స్ యాప్‌లు ఇందుకు ఉదాహరణ.). ఇన్‌స్టాగ్రామ్‌లో పుస్తకాల గురించి చర్చించి, వాటిని ప్రమోట్ చేసే బుక్‌ఫ్లుయెన్సర్లు ఈ పరిణామంలో ఒక కీలకమైన తోడ్పాటును అందిస్తున్నారు (తెలుగు కలెక్టివ్, ఆరుద్ర ఈశ్వర్, విముక్త సుధ వంటివారు ఇందుకు ఉదాహరణ). మొత్తంగా, ప్రభుత్వ ప్రోత్సాహం, పెద్ద సంస్థల మద్దతు, సినిమా ప్రముఖుల ప్రోత్సాహం... ఇవేమీ లేకుండా ఒక ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతున్నట్టు కనిపిస్తోంది. ఎందుకని ఈ పుస్తకాలు అమ్ముడవుతున్నాయి? ఎవరు కొంటున్నారు? ఎందుకు కొంటున్నారు? ఎలాంటి పుస్తకాలు అమ్ముడవుతున్నాయి? వంటి విషయాలపై అనక్‌డోటల్ రిఫరెన్సులు మినహాయిస్తే పరిశోధనలు కానీ, స్టడీలు కానీ పెద్దగా జరిగినట్టు కనిపించడం లేదు. ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో చేసిన ప్రచారం వల్ల పుస్తకాలు అమ్ముకోగలుగుతున్నారని విమర్శనాత్మకంగా రాస్తున్నవారు కూడా పాఠకులు ఎందుకు కొంటున్నారో, ఈ పుస్తకాల్లో ఏం ఆకర్షిస్తోందో లోతుగా పరిశీలించిన దాఖలాలు లేవు. తెలుగు కలెక్టివ్ అన్న ఇన్‌స్టాగ్రామ్ పేజీని స్థాపించి దాన్ని ఒక సాహిత్య, సాంస్కృతిక

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com